

**అభివృద్ధి చూసి ఓటేయండి**
**రోడ్‌షోలో పువ్వాడ**

14 లో




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం | 19 | నవంబర్ | 2023 | పేజీలు : 15


# జనసంద్రంగా మణుగూరు







-రాహుల్‌గాంధీ రాకతో పినపాకలో కాంగ్రెస్ లో నయా జోష్
-కాంగ్రెస్ ఏం చేసిందంటే....తెలంగాణ ఇచ్చింది....
-దొరల తెలంగాణకు-ప్రజల తెలంగాణకు మధ్య పోటీ
-కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేసీఆర్ కుటుంబానికి లబ్ధి
-అధికారంలోకి వచ్చాక తిన్నదంతా కక్కించి పేదలకు పంచుతాం
- ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ

**మణుగూరు, నవంబర్ 17 (మనం న్యూస్) :** రాహుల్‌గాంధీ రాకతో మణుగూరు జనసంద్రమైంది. కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ నెలకొంది. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ కేసీఆర్‌పై పలు విమర్శలు చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గురించి వివరించారు. పినపాక ఎంఎల్‌ఏ రేగా కాంతారావును ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వివరాలు 2లో...

భద్రాచలం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి

# తెల్లం వెంకట్రావునా... తాతా మధునా..

-ప్రచారంలో అభ్యర్థి పేరు కంటే తన పేరే బలంగా వినిపిస్తున్న వైనం
-విస్మయం వ్యక్తం చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు
-ఉద్యమకారులని, అధ్యక్షుడిని, సీనియర్లను దూరం పెడుతున్న వైనం
-అసంతృప్తిలో క్యాడర్...
-ఒంటరి పోరాటం చేస్తున్న వెంకట్రావ్
- మీడియా ముందు వాపోతున్న నాయకులు, కార్యకర్తలు





వివరాలు 11లో..





# గోదావరి జలాలను తీసుకరావాలన్నదే లక్ష్యం

## ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం, నవంబర్ 17(మనం బ్యూరో):** గోదావరి జలాలను జిల్లాకు తీసుకవచ్చి సాగునీటి కొరత తీర్చి సుభిక్షం చేయాలన్నదే తన లక్ష్యమని ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఖమ్మం పట్టణ 43వ డివిజన్ నెహ్రూ నగర్ లో ఎల్ఐసి ఏజెంట్స్ గౌరవ అధ్యక్షులు జంజీరాల రాజేష్, పుసులూరి రమేష్ బాబు, కోటేరు వెంకట్ రెడ్డి, రాజశేఖర్,తో పాటు ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల ఎల్ఐసి ఏజెంట్లు తుమ్మల నాగేశ్వర రావు విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భగా తుమ్మల మాట్లాడుతూ వారు అడ్డు పడ్డ సీఎం గారికి తెలియకుండా ఆర్అండ్‌బి మంత్రిగా ఉన్న నేను పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కలెక్టరేట్ నిర్మించాము. కొత్త కలెక్టరేట్ దగ్గర నుండి రింగ్ రోడ్ అయిన తర్వాత భవిష్యత్తులో హైదరాబాద్ కంటే బెస్ట్ సిటీ ఏదైనా ఉంటే ఖమ్మం అని చెప్పాలన్నారు. సాగర్ రాకపోయినా సీతారామ ప్రాజెక్టును అడిగి తీసుకున్న. ఆ ప్రభుత్వంలో నా కోసం చేరలేదు. గోదావరి జలాల కోసం వెళ్లాను. ఐదేళ్లుగా గోదావరి జలాలు గోదారిలోనే వెళుతున్నాయి. పట్టుదలతో నీళ్ల వదిలి అది చూసి రాజకీయాల నుండి తప్పుకోవాలని నా ఆశ. నాకు పదవి కోరిక లేదు. పదవి అవసరం లేదు. నీళ్ల అవసరం. అ నీళ్ల వస్తే అందరం కూడా సుభిక్షంగా ఉంటామని ఒక ఆశ ఉంది. గత 15, 20 ఏళ్లుగా ఆ గోదావరి నీటి కోసం 2లో..

# జనసంద్రంగా మారిన మణుగూరు

**మణుగూరు, నవంబర్ 17 (మనం న్యూస్) :** రాహుల్‌గాంధీ రాకతో మణుగూరు జనసంద్రమైంది. కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ నెలకొంది. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ కేసీఆర్‌పై పలు విమర్శలు చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గురించి వివరించారు. పినపాక ఎంఎల్‌ఏ రేగా కాంతారావును ఓడించాలని ప్రజలకు పిలుపుని చ్చారు. కేసీఆర్ ప్రతి సభలో కాంగ్రెస్ ఏం చేసిందని అడుగుతున్నారు. కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని, నీవు రాజువై కూర్చుని పాలిస్తున్నామని ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ మండల కేంద్రమైన మణుగూరులోని అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన కార్నర్ మీటింగ్‌లో రాహుల్ గాంధీ ప్రసంగించారు. తొలుత ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద రాహుల్ కు అగ్ర నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పోరిక బలరాం నాయక్ తదితరులు ఘన స్వాగతం పలికారు. తదుపరి కాన్వాయ్ ద్వారా మణుగూరు ప్రధాన కూడలి అంబేద్కర్ సెంటర్ నందు కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇప్పటికీ ప్రధానంగా ఒక ప్రశ్నని ప్రజల్ని అడుగుతున్నారని, ఇప్పటి వరకు కాంగ్రెస్ ఏం చేసిందని అంటే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని, దానికి నువ్వు రాజువై కూర్చున్నావని గుర్తు చేశారు. తెలంగాణలో కుటుంబ పాలన జరుగుతుందని అందువల్లే ప్రజలు ఒకరి చేత బాధింప బడుతున్నారని, అందుకే ఆ రాచరికపు పాలనను అంతమొందించాలని చూస్తున్నారని అన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే ప్రజలు బాగుపడతారని అనుకుంటే కేసీఆర్ కుటుంబం బాగుపడిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తాను దగ్గర నుండి పరిశీలించానని, ఈ ప్రాజెక్టు వలన కేసీఆర్ కుటుంబం బాగుపడిందే తప్ప ప్రజలకు ఏమాత్రమూ ఉపయోగం జరగలేదన్నారు. కేసీఆర్ కుటుంబం ప్రజల సంపదను ఏ విధంగా అయితే దోచుకుందో సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కాక ఆ సొమ్మును రాబట్టి తిరిగి ప్రజల ఖాతాలలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ తుఫాను నడుస్తుందని, ఈ తుఫాన్ లో బిఆర్ఎస్ నాయకులు కొట్టక పోతారని, ప్రజలు వారి ఓటు ద్వారా బుద్ధి చెప్తారని అన్నారు. ప్రస్తుతం బిజెపి, ఎంఐఎం, బిఆర్ఎస్ అన్నదమ్ముల పాత్ర పోషిస్తున్నాయని విమర్శించారు. తమ మొదటి లక్ష్యం ప్రజల ఆశీర్వాదంతో తొలుత తెలంగాణలో, తర్వాత కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడమేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. కర్ణాటకలోనూ వెంటనే గ్యారంటీలను అమలు చేశామని ఆయన గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేలా కాంగ్రెస్ పాలన సాగుతుందని తెలిపారు. తెలంగాణతో మా కుటుంబానికి రాజకీయ సంబంధం కాదు.. అనుబంధం ఉందని పేర్కొన్నారు. దొరల తెలంగాణ-ప్రజల తెలంగాణకు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ 2014 లో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, ప్రజల స్వప్నాన్ని సోనియాగాంధీ సాకారం చేసిందని అన్నారు. తెలంగాణ ప్రజలు రాజ్యాధికారం చేపట్టాలని ఆశించారని, అధికారం ఒక కుటుంబానికే పరిమితమైందని మండిపడ్డారు. కెసిఆర్ దేశంలోనే అత్యంత అవినీతి ముఖ్యమంత్రి అని, ఆయనపై ఈడీ, సిబిఐ విచారణ ఎందుకు జరగట్లేదో ప్రజలు ఆలోచించాలని చెప్పారు. తెలంగాణ ప్రజాధనం ఎవరి చేతుల్లోకి వెళ్తుందో చూస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలందరికీ సంపదను పంచుతామని రాహుల్ తెలిపారు. పినపాక ఎంఎల్‌ఏ రేగా కాంతారావు కన్నతల్లి లాంటి పార్టీని మోసం చేసి అభివృద్ధి పేరుతో అధికార పార్టీలోకి చేరాడని విమర్శించారు. పినపాకలో అరాచక పాలను అంతమొందించి, సిపిఐ, టిజెఎస్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లును గెలిపించాలని రాహుల్ కోరారు. 24 గంటల ఉచిత విద్యుత్ వస్తోందా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఇంట్లో మాత్రమే విద్యుత్ ఉందేమో?, ఆయన ఇంట్లో నుంచి బయటకు రారు గనుక కేసీఆర్కు తెలియదని, ఆయన మాదిరి ఉత్తుత్తి మాటలు చెప్పం.. ఆరు గ్యారంటీ పథకాలు కచ్చితంగా అమలు చేస్తామన్నారు. అలాగే అధికారంలోకి రాగానే కులగణన చేస్తామన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌ని ఆదరించాలని, పినపాకలో పాయం వెంకటేశ్వర్లుని గెలిపించాలని కోరారు. ఈ సభలో పిసిసి ప్రచార కమిటీ కో- కన్వీనర్, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పోదెం వీరయ్య, పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, పినపాక నియోజకవర్గ కో కన్వీనర్ చందా సంతోష్, పోలేబోయిన శ్రీవాణి, బట్ట విజయ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మెజారిటీతో సండ్ర గెలుపు ఖాయం

**-ఎంపీ నామ నాగేశ్వరరావు**

**-15 ఏండ్లలో ఏమి చేశానో మీకు తెలుసు : ఎమ్మెల్యే సండ్ర**

**- గెలిచిన వారం రోజుల్లో దళిత బంధు, బీసీ బందు అమలు చేస్తాం**



**కల్లూరు నవంబర్ 17 (మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గంలో సండ్ర వెంకటవీరయ్య గెలుపు ఖాయమని ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని శుక్రవారం యర్రబోయినపల్లి, చంద్రుపట్ల, పేరువంచ, ముగ్గు వెంకటాపురం, కొర్లగూడెం, నారాయణపురం గ్రామంలలో సండ్ర ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ ప్రజానికం అభిమానాన్ని చూస్తే సండ్ర వెంకట వీరయ్య అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని అర్థమవుతోందన్నారు. సీతారాం ప్రాజెక్టు పూర్తి చేయడంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని, ప్రాజెక్టు పనులు పూర్తి కాగానే ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు రెండు పంటలకు సమృద్ధిగా నీళ్ళు అందుతాయని అన్నారు. 11 సార్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం ఏమి చేసిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కరెంటు కోసం రైతులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో ఒక రైతుబిడ్డగా నాకు తెలుసని ఆయన పేర్కొన్నారు. రైతుల కష్టం ఎరిగి 24 గంటల కరెంటును అందించిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, కాంగ్రెస్ పరిపాలనలో ఉన్న రాష్ట్రాలను ఒకసారి ప్రజలు గమనించాలని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రజలలో నిత్య ఉంటూ,ప్రజల నాడి తెలిసినటువంటి వ్యక్తి అని, నాలుగోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించి సండ్ర ను దీవించాలని కోరారు. అనంతరం సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ 15 సంవత్సరాల్లో సత్తుపల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలు గమనించి ఆదరించారని, మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వార రోజుల్లోగా దళిత బంధు నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి పది లక్షల రూపాయలు అందేలా కృషి చేస్తానని, బీసీలకు బీసీ బందుతో యాదవ సోదరుల రుణం తీర్చుకుంటానని అన్నారు. మేనిఫెస్టిలో రూపొందించిన హామీలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందించే దిశగా ముందుకు సాగుతానని, మరొకమారు ప్రజలు నన్ను అధిక మెజార్టీతో గెలిపించి దీవించాలని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పిటిసి కట్ట అజయ్ బాబు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, గ్రామ సర్పంచులు సింగి సాల పద్మ ప్రసాద్, గొల్లమందల ప్రసాద్, అక్కిరెడ్డి అనూష, కువ్వారపు విజయరావు, బైరెడ్డి నరసింహ రెడ్డి, కీసర వెంకటేశ్వర రెడ్డి ,వ్యవసాయ మార్కెట్ వైస్ కాటమనేని వెంకటేశ్వర్లు గ్రామ ప్రజలు బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మధిర శాసనసభ్యునిగా ఒక్క అవకాశం ఇవ్వండి

**భట్టికి హైదరాబాద్ రాజకీయాలే ముఖ్యం**

**దళిత బంధు ఇస్తానన్న కేసీఆర్ మద్దతు ఇవ్వండి**

**బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు**

**బోనకల్, నవంబర్ 17(మనం న్యూస్):** కారు గుర్తుపై ఓటేసి శాసనసభ్యునిగా నాకు ఒక అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్ రాజు ఓటర్లను కోరారు. శుక్రవారం బోనకల్ మండలం సీతానగరం పెద్ద బీరవల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోసమే టూరిస్టు లాగా మధిర వచ్చే భట్టి విక్రమార్క కి ప్రజలందరూ ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మధిర ప్రజల కన్నా హైదరాబాదు రాజకీయాలే భట్టి విక్రమార్క కి ముఖ్యమని అందుకే ఆయన ని ఇక హైదరాబాద్ కే పరిమితం చేద్దామన్నారు. బోనకల్ మండల వ్యాప్తంగా ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని ప్రకటించిన కేసీఆర్ కి మద్దతుగా నిలవాలన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు ప్రతి ఇంటికి అందించిన కేసీఆర్ కి ఓటు వేసి మరొక్కసారి ఆశీర్వదించాలని ప్రజలను ఆయన కోరారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సీపీఎం సర్పంచ్



**వైరా, నవంబర్ 17(మనం న్యూస్ ):** మండల పరిధిలోని కొష్టాల గ్రామ సర్పంచ్ మంచాల జయరావు కాంగ్రెస్ తీర్థం పూచ్చుకున్నారు. శుక్రవారం పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కొస్టాల్ సర్పంచ్ జయరావు, మండలం నాయకులు మద్దెల బాబూరావు సీపీఎం పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శ్రీనివాస్ రెడ్డి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానిచ్చారు.జయరావు సీపీఎం నుండి కోష్టాల సర్పంచ్ గా గెలుపొంది గతంలో తాటిపూడి ఎంపీటీసీ , సర్పంచ్ ఉప సర్పంచ్ గా పనిచేశారు. ఈ సందర్భంగా జయరావు మ ాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ , కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉంటుందని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు దృఢ నిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు. వైరాలో రాందాస్ నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో వేముల బాలరాజు తదితరులు ఉన్నారు.

## గోదావరి జలాలను తీసుకరావాలన్నదే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నిస్తున్నా. ఇప్పుడు అది నెరవేరుతుంది. నేను శాసనసభ్యుడు గానే నీళ్ల వదిలి తప్పకుండా ఆ కార్యక్రమానికి మిమ్మల్ని పిలుస్తాను. అభివృద్ధి చేసి భరోసా పెంచాలన్నదే నా రాజకీయ లక్ష్యం, ఎన్నికలలో చేతి గుర్తుపై ఓటు వేసి విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, సాదు రమేష్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో రాష్ట్రానికి అన్యాయం

- కాంగ్రెస్ ని గెలిపించడానికి తహతహలాడుతున్న ప్రజలు
- కాంగ్రెస్ గెలుపు డిసైడ్ అయింది
- ప్రచారంలో రాందాస్ నాయక్

**కారేపల్లి, నవంబర్ 17 (మనం న్యూస్)** ;కెసిఆర్ పాలనలో రాష్ట్రానికి అ న్యాయం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్నింటినీ సరిచేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటున్నది వైరా నియోజకవర్గ అభ్యర్థిమాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండల పరిధిలోని కొత్త తండా, గుంపెళ్ళగూడెం, కట్టుగూడెం పేరే పల్లి రావోజి తండా, తులసియా తండా, బిక్య తండా, సూర్య తండా, అప్పాయగుడెం తదితర గ్రామాలలో ప్రచారాన్ని చేశారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ప్రచారంలో త్వరగా ఓటు వేసేందుకు తహతహలాడటం చూస్తుంటే ఈ విషయం అర్థం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ గెలుపు ఇప్పటికే డిసైడ్ అయిపోయిందని, ప్రజలందరూ ఈ విషయాన్ని నవంబర్ 30వ తేదీన నిజం చేయాలని కోరారు. ప్రజలందరికీ సంక్షేమ అభివృద్ధి పాలన కావాలంటే రాష్ట్రం నుంచి కెసిఆర్ పోవాలని కాంగ్రెస్ రావాలని అన్నారు. నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, పెన్షన్ల పెంపు, అన్ని కుటుంబాల ఆడబిడ్డలకు నెలకు 2500 రూపాయలు, రైతులకు 15వేల పంటసాయం, 5000 రూపాయల పెన్షన్లు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పోలూరి రామారావు, దూదిపాల భాస్కరరావు, వేములూరి కోటాచారి, సిపిఐ నాయకులు ఎర్ర బాబు , ఏపూరి లతా దేవి, మండల కార్యదర్శి బోళ్ళ రామస్వామి, చెరుకూరి నరసయ్య, నాగవెల్లి సుధాకర్ లతోపాటు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు పోట్ల మాధవి, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి వీర ప్రతాప్ (టోనీ), గోపాల్ నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, సురేందర్ మనియార్, సాపావట్ నాగులు ఈదర చలపతి, చాగంటి వెంకటేశ్వర్లు





(చిన్నా), గుగులోత్ శ్రీను, తోటకూరి రాంబాబు, మజీద్ పాషా, ధారావత్ భద్రు నాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, బానోత్ దేవలా నాయక్ , హీరాలాల్, గుగులోత్ నాగవేణి, భీముడు, వీరభద్రం ,వీరు, నాగేశ్వరరావు, సుధాకర్, ఉపేందర్ ,బాలు, అజ్మీరా కిరణ్, అజ్మీరా వీరన్న, బండారి వీర మల్లయ్య తో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**అందజేసిన పొంగులేటి ప్రధాన అనుచరుడు జాల కిరణ్**



**తిరుమలాయపాలెం, నవంబర్ 17(మనం న్యూస్):** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామపంచాయతీ శివారు పాపాయిగూడెం గ్రామానికి చెందిన చెందిన రేపాకుల రాజు గురువారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా శుక్రవారం పొంగులేటి శ్రీనన్న ప్రధాన అనుచరుడు జాల కిరణ్ మృతుని కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి పొంగులేటి అండదండలు ఉంటాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బాలకిరణ్ పిడిఆర్ వంశీ పిడియాల నవీన్ రేపాకుల వీరభద్రం జాల వెంకటేశం వెంకన్న సుబ్బారావు నాగేంద్ర కుమార్ అనిల్ ఉప్పల బ్రహ్మం పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

# బోనకల్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి షాక్

**జానకిపురం మాజీ ఉప సర్పంచ్ కుక్కల ప్రసాద్ రావు బీఆర్ఎస్ లో చేరిక**



**బోనకల్, నవంబర్ 17(మనం న్యూస్):** బోనకల్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ నేతలు వరుసగా భారీ షాక్ ఇస్తున్నారు .శుక్రవారం నాడు ఉదయం బోనకల్ మండలం జానకిపురం గ్రామంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ మాజీ ఉప సర్పంచ్ కుక్కల ప్రసాద్ రావు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. కెసిఆర్ చేసిన అభివృద్ధి తో పాటుగా అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ఆయనకు ఈ ఎన్నికల్లో మద్దతుగా నిలిచేందుకే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారి పేర్కొన్నారు.

# కేసీఆర్ సుపరిపాలనయే రాష్ట్రానికి శ్రీరామరక్ష

..ఎంపీలు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి

**సత్తుపల్లి, నవంబర్ 17(మనం న్యూస్):** రాష్ట్రాన్ని అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేయడమే కాక ప్రజా సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సుపరిపాలనయే మనందరికి శ్రీరామరక్ష అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలు అన్నారు. సత్తుపల్లి మండలం బుగ్గపాడు,రుద్రాక్షపల్లిలలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీలు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ తన పదేళ్ల పాలనలోనే ప్రగతిని పరుగులు పెట్టిస్తూ తెలంగాణను దేశం మొత్తం మీద అగ్రస్థానంలో నిలిపారని కొనియాడారు.ఇప్పుడు దిగ్విజయంగా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు,కార్యక్రమాలు ఇదేవిధంగా ముందుకు సాగడానికి గాను బీఆర్ఎస్ ఘన విజయం చేకూర్చుతూ కేసీఆర్ ని హ్యాట్రిక్ సీఎం నిలుపుదామని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసిన, చేస్తున్న, అంకితభావంతో ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఎన్నికల గుర్తు కారు గుర్తుకు ఓటేసి భారీ ఓట్ల మెజారిటీతో గెలిపిద్దామన్నారు.ఈ సందర్భంగా ఎంపీ



రవిచంద్ర, పార్థసారథి రెడ్డిలతో కలిసి బీఆర్ఎస్ నాయకుడు మానవతారాయ్ పాల్గొన్నారు.ఈ సమ్మేళనాలలో బుగ్గపాడు సర్పంచ్ జయచంద్ర రావు,ఎంపీటీసీ సున్నం సుశీల, రుద్రాక్షపల్లి సర్పంచ్ చిలకమ్మ, పార్టీ నాయకుడు దాసరి శ్రీధర్ రెడ్డిలతో కలిసి వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు.

# సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

**కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి**



**వేంసూరు, నవంబర్ 17(మనం న్యూస్):** వేంసూర్ మేజర్ గ్రామంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ కార్డ్ లను వివరిసూ కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలి ఆమె కోరారు, అనంతరం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, స్థానిక బిడ్డలం గా ఎన్నో సంవత్సరాలు నుండి ఇక్కడే ప్రజా సేవా చేస్తున్నాము. నిత్యం ప్రజలకు అందుబాటులో వున్నాము. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అవినీతి లేని పాలనా, అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ని ఆశీర్వదించండి.అని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు , వేంసూర్ మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు,యువత పాల్గొన్నారు.

# కందాల ఉపేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

**నేలకొండపల్లి, నవంబర్ 17(మనం న్యూస్):** నేలకొండపల్లి మండల పరిధిలోని మంగాపురం తండాలో బిఆర్ఎస్‌ను గెలిపించాలని సర్పంచ్ భూక్యా సుధాకర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ తీసి ఇంటింటికి ప్రచారం చేశారు. మూడోసారి వచ్చేది కెసిఆర్ ప్రభుత్వం అన్నారు. బి ఆర్ ఎస్ అభివృద్ధి పథకాలపై ఇంటింటికి ప్రచారం భాగంగా కెసిఆర్ వచ్చిన తర్వాత కరెంటు ,నీళ్లు మరికొన్ని అభివృద్ధి పథకాలు వచ్చాయని అన్నారు. పాలేరు అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్ ,బి ఆర్ ఎస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య ను గెలిపించాలి

**.. సత్తుపల్లి ఎన్నికల ఇంచార్జ్ రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి**
**.. సత్తుపల్లిలో ఐటీ హబ్ నిర్మాణం, శిల్పారామం ఏర్పాటు చేస్తాం**



**సత్తుపల్లి, నవంబర్ 17(మనం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ను భారీ మెజార్టీతో గెలిపించాలని సత్తుపల్లి ఎన్నికల ఇంచార్జ్ రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి కోరారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి, గాంధీనగర్, కృష్ణమందిర్ ,అంబేద్కర్ నగర్, తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు వార్డులో ఏర్పాటుచేసిన సమావేశంలో రాజ్యసభ సభ్యులు సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి బండి పార్థసార రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, సత్తుపల్లిని జిల్లా చేయటమే మా ముందున్న తక్షణ కర్తవ్యం అని జిల్లా చేయుటకు కావలసిన అర్హతలన్నీ పుష్కలంగా ఉన్నాయన్నారు, ఎన్నికల అయిన వెంటనే మంత్రి కేసీఆర్ ను సత్తుపల్లికి తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి దళిత బంధు అందజేస్తామని అన్నారు, దళితులే కాకుండా బిసి మైనార్టీలను కూడా ఆదుకునే ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడి ప్రజలకు ఏదో ఒక మంచి చేయాలని ఉద్దేశంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు, సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డుల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు తమ సంస్థలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని బండి పార్థసారధి రెడ్డి హామీ ఇచ్చారు, అనంతరం బీఆర్ఎస్ నేత మానవతారాయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ వాళ్ల మాటలను నమ్మి స్థానిక ప్రజలు మోసపోవద్దన్నారు. 23 ఏళ్ల కాంగ్రెస్లోనే పనిచేసే మోసపోయానని ఆ పార్టీలో క్రమశిక్షణ ఉండదని అందరూ సీఎం రేసులో అభ్యర్థులే ఉన్నారన్నారు, కాంగ్రెసోళ్లు జేబు చూస్తారని మానవతార ఎద్దేవా చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కోసం పూడి మహేష్, డిసిసిబి చైర్మన్ చల్లగుళ్ళ కృష్ణయ్య, కౌన్సిలర్లు ఎండి సలీమా ఖాతూమ్ గఫార్,గుండ్రా రాఘవేంద్ర, అద్దంకి అనిల్, దేవరపల్లి ప్రవీణ్ కుమార్, మారుతి సూరిబాబు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్ కే రఫీ వీరపనేని బాబి రాధిక, మేకల నరసింహారావు భవాని పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నోటు ఇస్తాం.. ఓటు వేస్తాం..!

**.. సండ్ర కే మా ఓటు : టిడిపి శ్రేణులు**
**... సండ్ర కోసం ప్రచారం చేయటం గర్వంగా ఉంది : సంభాని**



**కల్లూరు, నవంబర్ 17(మనం న్యూస్):** ఎన్నికలు సమీపిస్తున్న వేళ సత్తుపల్లి శాసనసభ్యులు బిఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం యర్రబోయినపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్, బిఆర్ఎస్ యువ నాయకులు పోట్రూ ప్రవీణ్ ఆధ్వర్యంలో కోలాటాలతో పూల జల్లులతో ఘన స్వాగతం పలికారు. ముందుగా రామాలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రచారంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలు బిఆర్ఎస్ కు మద్దతు ఇస్తున్నట్టు తెలియజేశారు.

**సండ్రన్న వెంటే మేమంతా– టిడిపి శ్రేణులు**

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం ఎన్నికల బరిలో నుంచి తప్పుకున్న తర్వాత, రాష్ట్రంలో టిడిపి నాయకులు, నేతల్లో కొంత కలవరం ఏర్పడినప్పటికీ సత్తుపల్లి నియోజకవర్గం లో గత మూడుసార్లుగా టిడిపి పార్టీ నుండి గెలిచిన సండ్ర వెంకటవీరయ్యకు మా మద్దతు ఉంటుందని యర్రబోయినపల్లి టిడిపి యువసేన యువకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి ప్రచారంలో పాల్గొన్నారు

**.సండ్ర లాంటి నాయకుడు కోసం పనిచేయటం గర్వంగా ఉంది : మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్**

సత్తుపల్లి నియోజకవర్గంలో రెండుసార్లు ప్రత్యర్థిగా పోటీచేసి మూడోసారి కూటమిలో మద్దతు తెలపడం జరిగిందని అన్నారు .15 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో సండ్రను, ఆయన పనితీరును గమనించానని నమ్ముకున్న ప్రజలకు సేవ చేయడమే ఆయన లక్ష్యమని, అటువంటి నాయకుడికి ప్రచారం చేయటం గర్వంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసం చేయటంతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నా సీనియారిటీని గౌరవించి సగౌరవంగా పార్టీలోకి ఆహ్వానించారని, అందుకే బిఆర్ఎస్ లో చేరానని అన్నారు.

**నోటు ఇస్తాం ఓటు వేస్తాం: దళిత మహిళలు**

యర్రబోయినపల్లిలో పర్యటించిన సండ్ర వెంకట వీరయ్యకు దళితవాడలో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 15 సంవత్సరాలు సత్తుపల్లి కి సుపరిపాలన అందించిన వెంకట వీరయ్య మళ్లీ గెలవాలని అన్నారు.సుమారు వందమంది మహిళలు మా నోటు తోనే మీ ప్రచార రథం ముందుకు సాగాలని మా ఓటు నీకే మా నోటు నీకే అంటూ ముక్తకంఠంతో అన్నారు.ప్రచారంలో భాగంగా ప్రజాదారణ చూసి సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ మళ్లీ గెలిపిస్తే మీ కుటుంబంలో సభ్యుడిగా, సామాన్య కార్యకర్త లాగా మీకు సేవ చేస్తానని, కొంతమంది పార్టీ మారారని నాపై చేస్తున్న దుష్ప్రచారం ఉద్దేశపూర్వకంగానే చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిడిపి లేకపోవడంతోనే నియోజకవర్గ అభివృద్ధి కోసమే బిఆర్ఎస్ లో చేరానని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల కోసమే పని చేశానని, అధికార పార్టీలోకి వచ్చాక అభివృద్ధి రెట్టింపు చేశానని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వాన్ని, నియోజకవర్గంలో నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు పాలేపు రామారావు, స్థానిక నాయకులు పుసులూరి శ్రీనివాసరావు,పోట్రు కిరణ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్మినేని నరసింహారావు, ఏఎంసి డైరెక్టర్ కొంగల లేహం, ఆత్మ డైరెక్టర్ నల్లగట్ల పంతులు, టిడిపి నాయకులు గద్దె నరేష్, జెట్టి మురళి, జెట్టి సతీష్,బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## నాన్న కు ఒక్క అవకాశం ఇవ్వండి,

**కారు గుర్తుకు ఓటు వేయండి**
**కమల్ రాజు తనయుడు లింగాల అభ్యుదయ్**



**ఎర్రుపాలెం, మధిర 17(మనం న్యూస్):** ఎర్రుపాలెం మండలం రేమిడిచెర్ల గ్రామంలో కమల్ రాజు తనయుడు లింగాల అభ్యుదయ్ ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర బీఆర్ఎస్ అభ్యర్థి గా నాన్న ను గెలిపించాలని, నిత్యం ప్రజల్లో అందుబాటులో ఉండే వ్యక్తిని ఆశీర్వదించాలి అని కోరారు.మూడుసార్లు గెలిచిన వ్యక్తి ప్రజల్లో లేడు అని,ప్రజలను ఇప్పటికి మూడుసార్లు మోసం చేశారు అని అన్నారు.కరోన కష్ట కాలంలో సైతం తన ప్రాణాన్ని లెక్కచేయకుండ ప్రజలకు అన్నివిధాలుగా అందుబాటులో ఉన్నారు అని అన్నారు.కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడంలో మధిర పాత్ర ఉండాలి అని,నాన్న కు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ప్రజలను అభ్యర్ధించారు.

## కాకరవాయిలో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారం



**తిరుమలాయ పాలెం, నవంబర్ 17 (మనం న్యూస్):** సార్వత్రిక ఎన్నికలలో భాగంగా తిరుమలాయ పాలెం మండలం కాకరవాయి గ్రామంలో పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కాకరవాయి గ్రామ సర్పంచ్ మౌనిక శ్రీనివాస్ ఆ పార్టీ కార్యకర్తలతో కలిసి గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోపాటు 2023 బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలతో వివరించి చెబుతూ ముచ్చటగా మూడోసారి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలి అంటే కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అన్నం లింగారెడ్డి, ధర్మపురి దుర్గయ్య, కొలిశెట్టి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి మల్లయ్య, గుంటి ప్రసాద్,కుదుర్ల మధు, గుంటి సురేష్, కొత్త చంద్రయ్య, గూడూరు శ్రీను, అబ్రపురి చంద్రయ్య, గుండాల చిన్న మల్లయ్య, గుండా ఆంజనేయులు ,కొత్తపెల్లి చిన్న మల్లయ్య,కొత్తపల్లి మన్సూర్,గుండె పోయిన రమేష్,వీరబోయిన దేవేందర్,దండ గంగయ్య,సుధాకర్, సురిగి సైదులు, శ్రీను,కందుకూరి ఉపేందర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఈశ్వర మాదారం ఉపసర్పంచ్

**కండువా కప్పి ఆహ్వానించిన ప్రసాద్ రెడ్డి**



**కూసుమంచి,నవంబర్ 17(మనం న్యూస్):** కూసుమంచి మండలం ఈశ్వర్ మాధవరం ఉపసర్పంచ్ మందడి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం కూసుమంచి మండల నాయకులు జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉంటుందని, తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు దృఢ నిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు. ఈనెల 30న జరగబోయే శాసనసభ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో మల్లంపాటి హర్షవర్ధన్, చందు రెడ్డి, ఆరూరి మురళి తదితరులు ఉన్నారు.

# అవకాశ, ఫిరాయింపుదారులకు ఓటు అడిగే హక్కు లేదు

**– సిపిఎం జాతీయ నాయకురాలు పుణ్యవతి**



**ఏన్కూరు, నవంబర్ 17(మనం న్యూస్):** అవకాశవాదులకు, ఫిరాయింపుదారులకు వైరా నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు లేదని సిపిఎం జాతీయ నాయకురాలు పుణ్యవతి విమర్శించారు. ఆ పార్టీ వైరా అభ్యర్థి భూక్య వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం మండల పరిధిలోని జన్నారం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ వైస్ చైర్మన్ రేగళ్ల తిరుమలరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ.. ఈనెల 30వ తారీకున రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయించే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయని, ఈ ఎన్నికల్లో అవకాశవాదులకు, ఫిరాయింపుదారులకు బుద్ధి చెప్పాలని, ప్రజల కోసం నిర్బంధాలు ఎదుర్కొని, జైలు శిక్షలు అనుభవించిన భూక్య వీరభద్రం సుత్తి-కొడవలి-నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చేశామని చెబుతున్న కేసీఆర్ గ్రామాల్లో పర్యటించాలని, ఏ గ్రామంలో కూడా డబుల్ బెడ్రూం ఇల్లు, రేషన్ కార్డులు, దళితబంధు, బీసీ బంధు అర్హులకు అందలేదని, కేవలం జెండాలు మోసిన బిఆర్ఎస్ నాయకులకు మాత్రమే ఇచ్చి అందరికీ ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ఈ మోసకారులను నమ్మొద్దని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే సిపిఎం అభ్యర్థి భూక్య వీరభద్రాన్ని గెలిపించాలన్నారు. కల్పించాలన్నారు. స్వాతంత్రం అనంతరం దేశాన్ని, రాష్ట్రాన్ని, పాలించిన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో లేక సీట్ల కోసం ఆరాటపడుతున్నారని, డబ్బు, మద్యం, ద్వారా గెలవాలని చూస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఉపాధి బిల్లులు రావాలన్నా, రైతాంగ సమస్యలు పరిష్కారం కావాలన్నా, పోడు పట్టాల అందాలన్నా, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు రావాలన్నా, ఎర్రజెండా బిడ్డ వీరభద్రంని గెలిపించాలని కోరారు. అనంతరం జన్నారం ఎస్టీ కాలనీ, ఏన్కూరు, టిఎల్ పేట, కేసుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా నాయకులు మెరుగు సత్యనారాయణ, మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, నాయకులు బాలాజీ, ఏర్పుల రాములు, ఇటికాల లెనిన్, గుడ్ల వెంకటేశ్వరరావు, స్వర్ణ కృష్ణారావు, అడప రామారావు, ఐద్వా రాష్ట్ర నాయకురాలు మెరుగు రమణ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రకుల పార్టీలను ఓడించండి

**... బహుజన పార్టీని గెలిపించండి ...బీఎస్పీ కూసుమంచి మండల అధ్యక్షులు దుంపల సాయి చరణ్**




**కూసుమంచి, నవంబర్ 17(మనం న్యూస్):** పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అగ్రవర్ణ పార్టీలను ఓడించాలని, బహుజనుల పార్టీని గెలిపించాలని బీఎస్పీ కూసుమంచి మండల అధ్యక్షులు దుంపల సాయి చరణ్ ఓటర్ మహాశయులకు పిలుపునిచ్చారు, కూసుమంచి మండలంలో ఏనుగు గుర్తుకు ఓటేయాలని కోరుతూ, గడపగడపకు తిరుగుతూ పెద్ద ఎత్తున అల్లిక వెంకటేశ్వరరావును గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు, ఈ సందర్భంగా కూసుమంచి బస్టాండ్ సెంటర్లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ,కూసుమంచి మండలంలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల కానీ ,డిగ్రీ కళాశాల గాని ఇంతవరకు ఏ పాలకులు కట్టించలేదని విమర్శించారు, కూసుమంచి మండల కేంద్రంలో కనీసం ప్రయాణికులకు బస్టాండ్ సౌకర్యం లేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు, కూసుమంచిలో కనీసం 24 గంటల సౌకర్యంతో పనిచేసే ప్రభుత్వ వైద్యశాల కూడా లేదని , ప్రజల ఆరోగ్యం గురించి ఏ పాలకులు పట్టించుకోవట్లేదు అని విమర్శించారు , ఖచ్చితంగా ఈనెల 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో ఏనుగు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అల్లిక వెంకటేశ్వరరావు ను గెలిపించినట్లయితే , పాలేరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలన్నీ తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# వైరా రిజర్వాయర్ కు సాగర్ జలాలు విడుదలకు అధికారులు హామీ

**రైతు ఉద్యమం తాత్కాలికంగా విరమణ**



**వైరా, నవంబర్ 17(మనం న్యూస్):** వైరా రిజర్వాయర్ కు సాగర్ జలాలు విడుదల చేసి ఆయకట్టు పరిధిలో ఇరవై వేల ఎకరాల్లో పంటలు కాపాడాలి అని శనివారం వైరా ఐబి డిఇ కార్యాలయం వద్ద రైతులు మహా ధర్నా 20 నుంచి రైతు దీక్ష తాత్కాలికంగా విరమణ చేసినట్లు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు తెలిపారు.శుక్రవారం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన తెలంగాణ రైతు సంఘం సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 30 వైరా లో స్థానిక అధికారులకు,అక్టోబర్ 31 జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన నిర్వహించి ఆయకట్టు పరిధిలో పంటలు రక్షించే ప్రయత్నం ప్రభుత్వం చేయాలి అని వినతిపత్రాలు అందజేయడం, నవంబర్ 16 వైరా ఐబి డిఇ కార్యాలయం వద్ద రైతులు ఎండిపోతున్న వరి దుబ్బులతో నిరసన వ్యక్తం చేయడం తో పాటు శనివారం నుంచి రైతులు దశల వారీగా ఉద్యమం కు పిలుపు ఇవ్వడం తో ఇరిగేషన్ ఉన్నత అధికారులు స్పందించి వైరా రిజర్వాయర్ నుంచి మిషన్ భగీరథ కు ఉపయోగించిన నీటి కి ప్రత్యామ్నాయం గా సాగర్ జలాలు విడుదల కు నిర్ణయం చేయడం తో శనివారం రైతులు మహా ధర్నా, సోమవారం నుంచి జరిగే రైతు నిరవధిక దీక్ష తాత్కాలికంగా విరమణ చేసినట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం మిషన్ భగీరథ కోసం 14 అడుగులు నీరు నిల్వ ఉండాలనే నిబంధన రద్దు కోసం రైతు ఉద్యమం కొనసాగుతుందని అన్నారు.సమావేశంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు మాజీ ఎంపిపి బొంతు సమత, పారుపల్లి కృష్ణారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు,పల్లెబోయిన కృష్ణ, కామినేని రవి, వల్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైరాలో రక్త దాన శిబిరం

**– రక్తదానం చేయండి– ప్రాణ దాతలు కండి!!**
**– మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత**

**వైరా, నవంబర్ 17(మనం న్యూస్ ):** మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలోని తలసేమియా వ్యాధిగ్రస్త పిల్లల సహాయం కోసం నవంబర్ 18వ తేదీ శనివారం రోజున ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు వైరా పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న వాసవి కళ్యాణ మండపం నందు 'రక్తదాన శిబిరం' ఏర్పాటు చేస్తున్నట్లు మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత ఒక ప్రకటనలో తెలియజేసారు. సోషల్ వర్కర్లు, రక్త దాతలు స్పందించి రక్త దానం చేసి, ఇతరుల ద్వారా రక్త దానం చేపించి తలసేమియా బాధిత పిల్లలకు మీ వంతు సహకారాన్ని అందించాలని ఆమె కోరారు . మీరు చేసే రక్తం దానం వలన పసిపిల్లల ప్రాణాలు కాపాడిన వారవుతారని ఆమె అన్నారు . రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి అని పిలుపునిచ్చారు. ఈ విషయాన్ని మరో 10 మందికి తెలియజేసి వారు కూడా రక్త దానం చేసేలా ప్రోత్సహించగలరని అన్నారు.. ప్రస్తుత ఎన్నికల సమయంలో రక్తం లభించక ప్రాణాలు కోల్పోతున్న తలసేమియా పిల్లలకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వివరాల కోసం 8309633034నెంబర్ ను సంప్రదించగలరని తెలిపారు.

## మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి,రాయల నాగేశ్వరరావు ముమ్మర ప్రచారం



**కూసుమంచి,నవంబర్ 17(మనం న్యూస్) :** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం కూసుమంచి,కేశవాపురం గ్రామాల్లో వరంగల్ మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.గ్రామంలో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఓటేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేస్తామని ప్రజలకు వారు వివరించారు.టీ దుకాణం లో టీ తాగి అక్కడ వారిని ఓట్లు అడిగారు..తన స్వగ్రామం చేగొమ్మ అని తనకున్న పరిచయాలతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని గెలిపించేదుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. టీపీసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ , పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈనెల ముప్పైన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని రాయల నాగేశ్వరరావు కోరారు.

## సంభాని సమక్షంలో బీఆర్ఎస్లో చేరిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 17 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణ, సంక్షేమ పథకాలు పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోళ్ళ అప్పారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, బీఆర్ఎస్ నాయకులు మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్ సమక్షంలో నేడు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకుని ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొర్రపాటి సాల్మన్ రాజు, కాలం కృష్ణ, వెలిశాల వేంకటాచారి, తోట రాజేష్, ఇజ్జగాని మధు,చెన్నారావు, సురేష్, కొత్తపల్లి నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# పిండిప్రోలులో పొంగులేటి శ్రీనన్నకు మెజార్టీ ఇప్పిస్తా

.. ఖమ్మం కార్పొరేటర్ దొడ్డ నగేష్

**తిరుమలాయపాలెం, నవంబర్ 18(మనం న్యూస్):** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామం లో శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పిండిప్రోలు గ్రామం లో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఓటేసి గెలిపించాలని ఖమ్మం కార్పొరేటర్ దొడ్డ నగేష్ కోరారు.కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేస్తామని ప్రజలకు వారు వివరించారు. తన స్వగ్రామం పిండిప్రోలు అని తనకున్న పరిచయాలతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని గెలిపించేదుకు శక్తి వంచన లేకుండా కృషి తన స్వ గ్రామం పిండిప్రోలు గ్రామంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పిండిపూల్ గ్రామంలో టీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ రాకుండా చేస్తామని మండలంలో పదిహేను వేల మెజార్టీ తో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా చేస్తానని ఆయన చెప్పారు. ఖమ్మం కార్పొరేటర్ దొడ్డ నగేష్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నరు. ఈనెల ముప్పైన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని దొడ్డ నగేష్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చామకూరి శ్రీనివాస్ రావూరి యాకుబ్రావ్ దొడ్డ గురవయ్య యూత్



కాంగ్రెస్ జిల్లా నాయకులు దూదిమెట్ల వెంకట్ మాజీ ఉప సర్పంచ్ రావేండ్ల వెంకన్న బాల నాగేశ్వరరావు గోగినపల్లి శ్రీను షేక్ జానీ జయలాల్ రమేష్ సుధాకర్ రామిల్ల సుధాకర్ చామకూరి నరసయ్య టెంకటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కందాల దీపిక ఇంటింటి ప్రచారం

**నేలకొండపల్లి, నవంబర్ 17(మనం న్యూస్):** నేలకొండపల్లి మండల పరిధిలో రామచంద్రపురం గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం కందాల ఉపేందర్ రెడ్డి కుమార్తె దీపిక బి ఆర్ ఎస్ గెలిపించాలని ఉపేందర్ రెడ్డి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారు. కెసిఆర్ వచ్చిన తర్వాత తెలంగాణ అభివృద్ధి అయిందని అన్నారు. కందాల ఉపేందర్ రెడ్డి కారు గుర్తు కి ఓటేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లంకెల శ్యామల, పిన్నె బోయిన కోటేశ్వరావు, విద్యల వీరబాబు, మస్తాన్ రెడ్డి ,మార్కెట్ చైర్మన్ నంబూరు శాంత



సత్యనారాయణ,బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నౌ బ్రహ్మయ్య, జెడ్పిటిసి మరికంటి ధనలక్ష్మి, అనగాని నరసింహారావు, కోటి సైదిరెడ్డి, మండల రైతు కన్వీనర్ శాఖమూరి సతీష్, బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు,

# తండ్రి గెలుపు కోసం తనయుల ప్రచారం

**సత్తుపల్లి టౌన్, నవంబర్ 17(మనం న్యూస్) :** పెనుబల్లి లోని రామచంద్రరావు బంజర, మండలపాడు, ఉప్పలచిలక గ్రామాల్లో సత్తుపల్లి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ని కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ... స్థానిక యువ నాయకులతో కలిసి బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా స్థానిక యువ నాయకులతో కలసి ప్రసారం చేస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న సండ్ర తేజ ,భార్గవ్



# మండలంలో ఓటర్ స్లిప్పుల పంపిణీ ప్రారంభం

**కారేపల్లి, నవంబర్ 17 (మనం న్యూస్);** సింగరేణి మండల వ్యాప్తంగా శుక్రవారం ఓటర్లకు సమాచార స్లిప్పులు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. మండల కేంద్రమైన కారేపల్లి లో పంచాయితీ కార్యదర్శి యాక లక్ష్మి పర్యవేక్షణలో సిబ్బంది గౌతమ్, సుల్తానా ఓటర్లకు ఓటర్ స్లిప్పులను అందజేశారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ఓటరు స్లిప్పులో పోలింగ్ బూత్ పేరు, క్రమసంఖ్య, పార్ట్ వివరాలు ఉంటాయన్నారు. ఓటరు సమాచార స్లిప్పు గురించి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటికీ తిరిగి ఓటరు స్లిప్పుతో పాటు, ఓటరు గైడ్, సి విజిల్ యాప్ పై రూపొందిన కరపత్రాన్ని ఇవ్వాలన్నారు. ఎవరి ఓటరు స్లిప్పు వారికే ఇవ్వాలని, రశీదు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఓటు వేసే విధానం, నైతికతతో



స్వేచ్ఛగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. సి విజిల్ యాప్ గురించి అవగాహన కల్పించి, యాప్ డౌన్లోడ్ చేసుకునేలా చైతన్యం తేవాలన్నారు. సి విజిల్ యాప్ బ్యానర్లు గ్రామాల్లో ప్రదర్శించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. డబ్బు, మద్యం, ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని, ఓటుహక్కును న్యాయబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు.

## స్ట్రాంగ్ రూమ్ పరిశీలించిన పరిశీలికలు కానారామ్

### సమస్యాత్మక పోలింగ్ బూత్ లలో ఏర్పాట్లపై సూచనలు



**మధిర,నవంబర్17(మనం న్యూస్):** మధిర శాసనసభ స్థానానికి జరగనున్న ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియలో ప్రధాన భూమిక పోషించనున్న ఈవీఎంల ను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును శుక్రవారం ఎన్నికల పరిశీకులు కానారామ్, ఐఏఎస్ పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి జి గణేష్ తో కలిసి మండల పరిధిలోని ఖాజీపురం పాలిటెక్నికల్ కాలేజ్ నందు స్ట్రాంగ్ రూమును పరిశీలించిన ఆయన అనంతరం మండలంలోని పలు సమస్యాత్మక గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు బూతు స్థాయి యంత్రంగానికి ఆయా ప్రాంతాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఏర్పాట్లపై సూచనలు చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన కూసుమంచి సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి



**కూసుమంచి, నవంబర్ 17 ( మనం న్యూస్ ) :** కూసుమంచి మండల కేంద్ర సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి బస్మాగి మధు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను ఆకర్షితులై , కూసుమంచి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు... బస్మాంగి మధును పార్టీలోకి ఆహ్వానించిన వారిలో కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ , సర్పంచి చన్న మోహన్ రావు, మాజీ సర్పంచ్ భారీ వీరభద్రం ,మాజీ వార్డు నెంబర్ దామల పాపారావు, మాజీ సర్పంచ్ గుండా దామోదర్ రెడ్డి ,కొండా మహిపాల్ , అర్వ పెల్లి మల్లికార్జున, హర్వ పెల్లి జనార్ధన్ ,దారా జనార్ధన్, వార్డు నెంబర్ తంగేళ్ల చంద్రయ్య ,ఎండి కలీం , మహిళా నాయకురాలు వినోద, తదితరులు ఉన్నారు.

## పొంగులేటి గెలుపు కోసం జోరుగా సాగుతున్న ప్రచారం

### సర్పంచ్ చెన్న మోహన్, ఎంపిటిసి మాదాసు ఉపేందర్ నాయకత్వంలోగడపగడపకు ఆరు గ్యారెంటీ ల ప్రచారం



**కూసుమంచి, నవంబర్ 17(మనం న్యూస్):** కూసుమంచి గ్రామంలో పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ,గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించబడింది ,ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు , కూసుమంచి సర్పంచ్ చెన్నమోహన్ రావు, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, మాజీ సర్పంచ్ భారీ వీరభద్రం, చౌడవరపు కృష్ణారావు, దామోదర్ రెడ్డి , తంగెళ్ల చంద్రయ్య , కొక్కిరేణి రమేష్, దోతీ యాకూబ్ , దోతీ వెంకన్న , అర్వపల్లి జనార్ధన్ , బెల్లంకొండ కిరణ్ , బుర్ర వీరభద్రం , దామల పాపారావు , ఎండి కలీం , మహిళా నాయకురాలు వినోద , అర్వపల్లి జనార్ధన్ , అర్వపల్లి మల్లికార్జున, వార్డు నెంబర్ కందుల వెంకన్న, దితరులు పాల్గొన్నారు.

# పారదర్శకత సీపీఎం విధానం



**కారేపల్లి రూరల్, నవంబర్ 17 (మనం న్యూస్) ;**పేదల సమస్యలపై పోరుబాటే సీపీఎం విజయబాట అని సీపీఎం రాష్ట్ర నాయకులు మూడు శోభన్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలో వైరా నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రం గెలుపు కాంక్షిస్తూ ఇంటింట ప్రచారం నిర్వహించారు. సీపీఎం గెలుపు అవశ్యకతను వివరిస్తూ, భూక్యా వీరభద్రం పేదల కోసం చేసిన పోరాటాలు, ఎదుర్కొన్న నిర్భింధాలను తెల్పుతూ ప్రచారం సాగించారు. ఈసందర్బంగా మూడ్ శోభన్ మాట్లాడుతూ పారదర్శకత సీపీఎం విధానమని వైరా నియోజవర్గంలో పేదల ఆకాంక్షకు అనుగుణంగా సంక్షేమం సాగాలంటే సీపీఎంను గెలిపించాలని కోరారు. సీపీఎం గిరిజనుల సమస్యలపై రాజీ లేని పోరాటాలు సాగిస్తుందన్నారు. పోడుసాగుదారుల అండగా సీపీఎం ఉండి ఫారెస్టు నిర్భాంధాలను ఎదుర్కొని పోడు హక్కులు సాధించుకోగలిగామనే విషయం గుర్తించాలన్నారు. ఐదేండ్లు ప్రజాసమస్యలపు పట్టని నాయకులు ఎన్నికల సమయంలో ఓట్లను కొనుగోలు చేయటానికి ఎరవేస్తున్నారని, ప్రలోభాలకు లోనుకాకుండి నిఖ్సాన నేత భూక్యా వీరభద్రం గుర్తు సుత్తికొడవలి నక్షత్రంపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాణిక్యారం, కారేపల్లిలో కార్యకర్తలు ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్, మండల కమిటీ సభ్యులు దాసరి మల్లయ్య, నాయకులు ఇస్లావత్ చందర్, కే.ఉమావతి, ముండ్ల ఏకాంబరం, అన్నారపు కృష్ణ, ఎస్కె.బందేలి పాల్గొన్నారు

# విస్తృతంగా ఓటర్ స్లిప్పుల పంపిణీ



**కూసుమంచి,నవంబర్ 17(మనం న్యూస్)** :కూసుమంచి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి శంకర్ ఆధ్వర్యంలో , గడపగడపకు ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమం శరవేగంగా జరుగుతున్నది, ఈ సందర్భంగా ప్రతి ఓటరును కలిసి ఓటర్ స్లిప్పులు ఇస్తూ వారికి పలు సూచనలు చేస్తున్నారు, భయం లేకుండా ప్రతి ఓటరు ఓటు వేయాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నైతికంగా ,నిర్భయంగా ఓటు వేయాలని సూచించారు, సరైన అభ్యర్థికి ఓటు వేయాలని, డబ్బులు తీసుకోవడం ప్రలోభాలకు లొంగి ఓటు వేయకూడదు అన్నారు, ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు, ప్రతి పౌరురాలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కలెక్టర్ విస్తృత పర్యటన

## ... ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన



**కూసుమంచి , నవంబర్ 17 ( మనం న్యూస్ ) :** కూసుమంచి మండలంలో శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా కలెక్టర్ వి పి గౌతం విస్తృతంగా పర్యటించారు, కూసుమంచి, పాలేరు, నాయకన్ గూడెం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు, అదేవిధంగా నాయకునిగూడెం పోలీస్ చెక్పోస్ట్ ను పరిశీలించారు,అదేవిధంగా కూసుమంచి 186 పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు, అదేవిధంగా గ్రామంలో స్లిప్పులు పంచుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు ,నేరుగా ఓటర్ల దగ్గరికి వెళ్లి పరిశీలించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్ గ్రామపంచాయతీ సిబ్బంది కొక్కరేని రమేష్ , మునగంటి సాయి , జంగిల్ వెంకటనారాయణ, వెంకటేశ్వర్లు, నలగాటి ప్రవీణ్, గ్రామ ప్రజలు , ఓటర్ స్లిప్పు పంచుతున్న అధికారులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో ఘనంగా నాగుల చవతి వేడుకలు



**కారేపల్లి, నవంబర్ 17 (మనం న్యూస్); కారే**పల్లి మండలంలోని పలు ఆలయాల్లో శుక్రవారం నాగుల చవితి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన కారేపల్లి లోని పెద్దమ్మ తల్లి ఆలయం లో వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసి పుట్టలో పాలు పోసి తమ మొక్కులను చెల్లించుకున్నారు. రైల్వే స్టేషన్ రోడ్ లోని శివాలయంలో, సంత సమీపంలోని నాగమ్మ చింత వద్ద భక్తులు పుట్టలో పాలు పోసి పూజలు చేశారు.

# ఇథనాల్ పరిశ్రమ అనుమతులను వెంటనే రద్దు చేయాలి



**మధిర,నవంబర్17(మనం న్యూస్):** మధిర మండల పరిధిలోనితొండలగోపవరం గ్రామం సమీపంలో ఏర్పాటు చేయబోయే ఇథనాల్ పరిశ్రమకు సంబంధించిన అనుమతులను తక్షణమే రద్దు చేయాలని సిపిఎం మండల నాయకులు మద్దాల ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు వల్ల ప్రజలకు జరగబోయే నష్టాలను వివరిస్తూ గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ పరిశ్రమపై కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క, బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు తన వైఖరి ఏమిటో ప్రెస్ మీట్ పెట్టి వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.

# అభిమానం అంటే ఇదే కదా.....



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 17 ( మనం న్యూస్) :** అభిమానానికి ఆస్తులు అడ్డు గోడలు లేవు అని నిరూపించిన హెటిరో సీఎండీ ఖమ్మం రాజ్యసభ సభ్యుల డా. బండి పార్థసారథి రెడ్డి. సత్తుపల్లి పట్టణంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా కాలిబాట ద్వార మండుటెండలో వార్డు వార్డు తిరుగుతున్న పార్థసారథి రెడ్డి ని చూసి ఒక అవ్వ రెడ్డిని తన హృదయానికి హద్దుకుంది...ఏసీ గదిలో ఉంటూ చెమట బిందువు అంటే ఏమిటి తెలవని పార్థసారథి రెడ్డి ఇలా మండుటెండలో ఎమ్మెల్యే కోసం ఒక సామాన్య వ్యక్తిలాగ తిరుగుడుంటం చూసి అవ్వ హృదయం చలించుకుపోయింది.

# ముస్లిం సోదరులను కలిసిన మట్టా దయానంద్



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 17 (మనం న్యూస్) :** సత్తుపల్లి పట్టణం – పెద్ద మసీద్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం నాడు నమాజ్ అనంతరం ముస్లిం సోదరులను మట్టా దయానంద్ కలుసుకున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో సిపిఐ, తెలుగుదేశం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి ని డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి మద్దతు తెలపాలని ముస్లిం సోదరులను కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పట్టణ, మండలం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్లోకి కొనసాగుతున్న వలసలు

## 30 కుటుంబాలతో రేలకాయలపల్లి సర్పంచ్ చేరిక



**కారేపల్లి, నవంబర్ 17 (మనం న్యూస్) ;**

కారేపల్లి మండలంలో అధికార బి ఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వలసలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మండల పరిధిలోని పేరుపల్లి గ్రామంలో వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గేటురేలకాయలపల్లి సర్పంచ్ బానోతు సక్రాంతో పాటు 30 కుటుంబాలు కాంగ్రెస్ లోకి చేరాయి. ఈ సందర్భంగా సర్పంచ్ సక్రాం నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలకు ఆకర్షితులై గ్రామంలోని ప్రజలందరి కోరిక మేరకు వారితో కలసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నామన్నారు. పేరుపల్లి గ్రామపంచాయతీలో ఇద్దరు వార్డు సభ్యులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బిక్కతండ గ్రామానికి చెందిన రాంకీ, నంద్యా, లచ్చు, దేవిలాల్, శంకర్ ఆధ్వర్యంలో 41 కుటుంబాలు కాంగ్రెస్లో చేరాయి. కాగా కాంగ్రెస్ లో చేరిన వారు రాందాస్ నాయక్ కు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేసే ఆరు గ్యారంటీల పథకాలను ప్రజలందరూ స్వాగతిస్తున్నారన్నారు. కాంగ్రెస్ లోకి వచ్చిన సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రచారం ప్రతిచోట స్వచ్ఛందంగా ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# మెచ్చా గెలుపుకి అడ్డు లేదు..






## నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఓటు వేయండి...

**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 17 ( మనం న్యూస్ ) :** మండలంలో మెచ్చా నాగేశ్వరరావు విస్తృత పర్యటన భాగంగా మొదట శ్రీ సత్యమ్మ తల్లి దర్శించుకొని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, జానకిపురం, ఊటుపల్లి, రంగాపురం, గుంపెన, మర్రిగూడెం, పెద్దిరెడ్డిగూడెం, కోయకట్టుగూడెం, నామవరం, పెంట్లం పర్యటించి బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో వివరిస్తూ, నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి అని కోరారు. పూర్తిస్థాయిలో అభివృద్ధి కావాలి అంటే ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఓటు వేసే విధంగా నన్ను గెలిపించాలన్నారు. రాష్ట్రంలో నియోజకవర్గంలో అన్ని రకాల సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చిందని, ఈ మండలానికి 50 కోట్లు పైచిలుకు అభివృద్ధి పనులను చేశానని, బిఆర్ఎస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,రైతుబంధు,రైతు బీమా, పోడు రైతులకు పోడుబంధు, పోడు భీమా , ఆరోగ్యశ్రీ, గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్టు, బాలింతలకు కెసిఆర్ కిట్టు, ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తున్నామని, ముఖ్యంగా గిరిజనులకు గిరిజన వికాస్ ద్వారా ఉచితంగా బోరు, మోటారు ఇవ్వడం జరిగిందని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే ఎన్నో సంక్షేమ పథకాలు నెరవేరుస్తాయని మరింత అభివృద్ధి జరిగిద్దని, కారు గుర్తుకు ఓటెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి వెంకటేశ్వర్లు, సున్నం నాగమణి,వగ్గేల పూజ, భూక్యా ప్రసాద్, సోయం వీరభద్రం, బానోత్ పద్మావతి, మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు, మండల ఉపాధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వరావు, ఎంపీపీ మావిళ్ళపల్లి రామారావు, మామిళ్ళపల్లి చిన్న లక్ష్మణరావు, బూరుగుపల్లి కృష్ణ, వేముల హరీష్, మామిళ్ళపల్లి పెద్ద లక్ష్మణరావు, కట్ట శివ, ఉప్పు తల శీను, దోసపాటి రాంబాబు, చల్లా రాంబాబు, చల్లా రమేష్ బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ నుండి జోరుగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 17 (మనం న్యూస్)** : అన్నపురెడ్డిపల్లి మండల పరిధి మర్రిగూడెం గ్రామంలో సీనియర్ నాయకులు గాలం వలరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, పర్సా వెంకట్,భాణవత్ భీముడు , దుబ్బాకుల రాము,సమక్షంలో 106 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పి నా అశ్వరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జారే ఆదినారాయణ. ఈ కార్యక్రమంలో జారే ఆదినారాయణ మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీని రాష్ట్రంలో మట్టి కనిపించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని, కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు అండగా ఉంటానని, నేను అందరి వాడిని నన్ను ఆశీర్వదించండి. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి గడపగడపకు ప్రచారం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి లోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ హయాంలో పేదలకు పక్క ఇల్లు, రైతు రుణమాఫీ, ఆసరా పెన్షన్లు, ఉచిత కరెంటు, అనేక మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు అమలు జరిగిందని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ కి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జారే ఆదినారాయణ ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, సిపిఐ, వైయస్సార్సీపి, పార్టీల మద్దతుతో బిఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన నాగేశ్వరరావు, వీరబోయిన వెంకటేశ్వర్లు గాలం నాగేశ్వరరావు, గాలం కాటంరాజు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పానుగంటి రామారావు, చల్ల పుల్లయ్య, రమణ, కొండ్రు రత్నం బాబు, సవలం కృష్ణ, మడివి రంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అగ్రవర్ణ అహంకారానికి - బహుజన వాదానికి మధ్య పోటీ

– బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 17 (మనంప్రతినిధి) :** ప్రజల సమస్యల కోసం గొంతెత్తే బీఎస్పీని గెలిపించుకుంటామని ఎన్నికల ప్రచారంలో ప్రజలే చెప్తున్నారని బీఎస్పి కొత్తగూడెం నియోజకవర్గం అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు.ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మండల పరిధిలోని చాతకొండ,హమాలీ కాలనీ, డ్రైవర్స్ కాలనీ,లోతు వాగులో పర్యటించారు.ప్రచారానికి బీఎస్పీ అభ్యర్థి కామేష్ వస్తున్నాడు అని తెలుసుకొని ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ పదవులకు,డబ్బులకు ఏ రోజు తాను ఆశపడలేదని కేవలం ప్రజలు బాగుంటే చాలనుకొని రాజకీయం చేశానని ఉద్విగ్నంగా అన్నారు. ప్రతిపక్షంలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తన విలువైన 15 సంవత్సరాల జీవితాన్ని ఫణంగా పెట్టానని అన్నారు అండబలం,ఆర్థిక బలం,అధికార బలం లేకుండానే ముందుకు సాగుతున్నానని భవిష్యత్తులో కూడా సాగుతానని హామీ ఇచ్చారు.డబ్బు సంచులు,నోట్ల కట్టలు రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో రాజకీయం చేయాలంటే డబ్బు ఉండాలంటే తాను నమ్మను అన్నారు ప్రజల దీవెనలు ఆశీస్సులు,ఉన్నంతకాలం ఎన్నేళ్లయినా రాజకీయాలు చేస్తానని స్పష్టం చేశారు.జనరల్ స్థానంలో దళితుడైన తాను పోటీ చేయడాన్ని రాజకీయ పార్టీలు ద్వేషిస్తున్నాయని, తన పోటీని జీర్ణించుకోలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణ అహంకారం ఒకవైపు పోటీ చేస్తుందని, గిరిజనులు, దళితులు, బీసీలు, మైనార్టీలు బీఎస్పివైపే ఉన్నారన్నారు. వీరందరి మద్దతుతో తాను రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలవ బోతున్నానని తన గెలుపును ఎవరు అడ్డుకోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి చెనిగరపు నిరంజన్ కుమార్, గుగులోత్ రాహుల్, పోలే కనకరాజు, నాని తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న నిరుద్యోగ కుటుంబాలు

యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తల్లిదండ్రుల నీరాజనాలు

పొదెం మధుకి పెరుగుతున్న ఆదరణ



**భద్రాచలం, నవంబర్ 17( మనం న్యూస్)** తెలంగాణ రాష్ట్రం వస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని నమ్మబలికిన టిఆర్ఎస్ పార్టీ .నేడు అధికార దాహంతో మరల మూడోసారి ముఖ్యమంత్రిగా కొనసాలాగా కేసీఆర్. ధన బలంతో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ బలిదానాలను అడ్డం పెట్టుకొని తెలంగాణ ఉద్యమంలో ఆత్మ బలిదానాలు చేసిన ఏ ఒక కుటుంబానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికి న్యాయం చేయలేదని ఉద్యమ కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి .అందులో భాగంగానే భద్రాచలం పట్టణంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిరుద్యోగులు తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ .అనే ఉద్దేశంతో ఈసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని, భద్రాచలం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య నీతి, నిజాయితీతో కూడుకున్న రాజకీయం చేస్తున్న విధానం పట్ల నిరుద్యోగ యువకులు ఆకర్షితులై పొదెం మధు చంద్ర సారథ్యంలో పనిచేస్తూ ప్రతి కాలనీలో తిరుగుతూ నిరుద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసిన విధానాన్ని, పేపర్ లీకేజీలు గురించి వివరిస్తూ ప్రతి కుటుంబంలో చైతన్యం కల్పిస్తున్నారు. మధు చందు తో పాటు స్థానిక యువకులు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని, ప్రతి కాలనీలో తిరుగుతూ తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ,ఇంటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ముత్తవరపు శ్రీనివాస్ , రావుల అనిల్ కుమార్, రాయపూడి జయకర్, బత్తుల జీవన్, నూకల కిరణ్ కుమార్, జక్కుల నరసింహ. కేసుపాక రమేష్, కంచు చెన్న కేశవలు, వడే జగదీష్, సడియం వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కు బిగ్ షాక్

ముఖ్య నాయకులు కాంగ్రెస్ లో చేరిక



**మణుగూరు నవంబర్ 17 (మనం న్యూస్ )** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నందు ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ కార్నర్ మీటింగ్ ఉన్న నేపథ్యంలో బిఆర్ఎస్ కు చెందిన ముఖ్య నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంపీటీసీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయిన గుడిపూడి కోటేశ్వరరావు బి ఆర్ ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ ముఖ్య నాయకులు ప్రచార కో కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇంకా వేరే కాదు రానున్న వారంరోజుల్లో ఇంకా చాలామంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారని తెలియజేశారు. పినపాక నియోజకవర్గం లో ప్రస్తుత రాజకీయాల్లో జరుగుతున్న ఒడిదుడుకుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంపీటీసీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడి కోటేశ్వరరావు కాంగ్రెస్ లో చేరడం మంచిదని అన్నారు.

## ముమ్మరంగా బిఆర్ఎస్ ప్రచారం..



**గుండాల, నవంబర్ 17 (మనం న్యూస్)** : బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పినపాక నియోజకవర్గ అభ్యర్థి రేగా కాంతారావు విజయాన్ని కాంక్షిస్తూ గుండాల మండల వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలం లోని లక్ష్మీపురం, కన్నాయి గూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంత రావు ను గెలిపించాలని ప్రజలను కోరారు రైతుబంధు ,దళిత బంధు ,కళ్యాణ లక్ష్మి వంటి అనేక సంక్షేమ పథకాలు టిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుందని ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, అధికార ప్రతినిధి తిరు కొల్లూరి రాము, గడ్డం రమేష్ నిట్ట రాములు గంగాధరి నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## 12వ రోజుకు చేరిన మండల దీక్ష

**ఆళ్లపల్లి, నవంబర్ 17 (మనం న్యూస్) :** ప్రపంచంలోని ప్రతి జీవి ప్రతి ప్రాణి ఎల్లప్పుడూ హెల్త్ తో, హెల్త్ తో, ప్రాపర్ రిలేషన్ తో జీవించాలి అనే సంకల్పంతో మండల దీక్ష చేపట్టి శనివారం రోజు నాటికి 12 రోజులకు చేరిన సందర్భంగా ప్రకృతి ప్రేమికులు ఫుటేరియన్ షేక్ మహమ్మద్ పాషా మాట్లాడుతూ తను దీక్ష చేపట్టిన 11 రోజులలో తను నాలుగు కిలోల బరువు తగ్గినట్లు తెలిపారు. ఈ దీక్ష వల్ల ప్రతి ఒక్క ప్రాణికి జీవికి మంచి జరుగుతుందని ప్రతి ప్రాణి కి ,ప్రతి జీవికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## మటన్ షాపులో మటన్ కొట్టి ఓట్లు అభ్యర్థించిన చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి

ఆరవ వార్డు కాపు కృష్ణ సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం





**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 17 ( మనం ప్రతినిధి) :** మున్సిపాలిటీ 6 వ వార్డు లో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ ఆధ్వర్యంలో కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపగడపకు తిరుగుతూ వనమా చేసిన అభివృద్ధిని వివరిస్తూ తిరిగి వనమానే మళ్లీ గెలిపించుకోవాలని చైర్ పర్సన్ దంపతులు ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మటన్ షాప్ లో మటన్ కొట్టి కొత్తగూడెం పట్టణ ప్రథమ పౌరురాలు ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం ను ఎమ్మెల్యేగా వనమా వెంకటేశ్వరరావు ఎంతో కృషితో వార్డులను ఎంతగానో అభివృద్ధి చేశారని ప్రతి లైన్ కి సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించడం జరిగిందని కంటి ముందే అభివృద్ధి కనిపిస్తుందని ఇంటి ముందు ఉండే అభ్యర్థిని గెలిపించాలని వారు కోరారు. కొత్తగూడెం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడం కొరకు మూడువేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఆరో వార్డులో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, పార్కులు జిమ్ములు తో పట్టణం అభివృద్ధి చెందుతోందని వారన్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చరిత్రను సృష్టిస్తారని వనమా వెంకటేశ్వర్ రావు గెలిచి అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తారని వారు అన్నారు.

## బీఎల్ఓ లకు ఓటర్ స్లిప్ లు పంపిణీ

**పినపాక, నవంబర్ 17 (మనం న్యూస్ ) :** గ్రామాల్లో, పట్టణంలోని ప్రతీ ఇంటికి తిరిగి ఓటర్లకు ఓటర్ స్లిప్పు పంపిణీ చేయాలని ఎంపీడీఓ చంద్ర శేఖర్, తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం మండలంలో పలు గ్రామాలలో ఓటర్ స్లిప్ లను బీఎల్ఓ లకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓటర్లకు స్లిప్ లను సకాలంలో పంపిణీ చేసి, ఎన్నికల్లో తప్పక తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్యం కల్పించాలన్నారు. ఎన్నికల విధులను తప్పక పాటించాలని, ఎక్కడా అలసత్వం చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు, స్థానిక సెక్రటరీలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# మేం ఏ పార్టీకి మద్దతు ప్రకటించలేదు

కొత్తగూడెం టిడిపి శ్రేణులు

కొత్తగూడెం టిడిపి పట్టణ అధ్యక్షులు కొండ స్వామిని పార్టీ నుంచి బహిష్కరించిన టిడిపి

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆగ్రహించిన కొత్తగూడెం టిడిపి శ్రేణులు

ప్రతి కార్యకర్త అభిప్రాయం తీసుకొని మద్దతిస్తాం

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 17 (మనం ప్రతినిధి) :** కొత్తగూడెం నియోజకవర్గంలో టీడీపీ ఏ పార్టీకి మద్దతు ఇంకా ప్రకటించలేదని, ఎవరికి మద్దతు ఇస్తే కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రతి కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుంటున్నామని, అంతలోనే కొత్తగూడెం పట్టణ టీడీపీ అధ్యక్షులు కొండస్వామి సిపిఐకి టిడిపి మద్దతు ప్రకటిస్తుందని ప్రకటించడం పట్ల కొత్తగూడెం టిడిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు కాపా.కృష్ణమోహన్, కొత్తగూడెం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్(బీసీ నేత ) కనుకుంట్ల కుమార్, టిడిపి శ్రేణులు అందరు ఆమోదంతోని కొండస్వామిని పార్టీ నుంచి బహిష్కరించారని ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీని భ్రష్టు పట్టించాలని చూస్తే సహించేదే లేదని, పార్టీ నిర్ణయానికి కట్టుబడి అందరు ఉండాలని, ఎంతటి పెద్ద నాయకుడైన పార్టీని వ్యతిరేకిస్తే ఇదే జరుగుతుందని పేర్కొన్నారు.



కొండ స్వామిని పార్టీ నుంచి బహిష్కరించడం పట్ల పాల్వంచ పట్టణ అధ్యక్షులు కళ్యాణం లక్ష్మీపతి, జిల్లా టిడిపి నాయకులు కత్తి శ్రీను, చారు గుండ్ల దేవి ప్రసాద్, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు ఎండి సర్వర్, సుజాతనగర్ పార్టీ మండల అధ్యక్షులు మండవ సురేష్ , మండల ప్రధాన కార్యదర్శి ఎం డి అక్బర్ పాషా, చుంచుపల్లి మండల అధ్యక్షులు మన్నేపల్లి కోటయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి తాజ్, ఐటీడీపీ నేత కముజు ఆనంద్, తెలుగు యువత నేత తాండూరి దుర్గాప్రసాద్, పట్టణ తెలుగు యువత. నేత ఎం. సాయి ప్రకాష్, కొత్తగట్టు.భార్గవ్, హరి సింగ్ నాయక్, గోవిందు నాయక్, మైనార్టీ నాయకుడు షబ్బీర్ పాషా, వినోద్. బహిష్కరణ తీర్మానాన్ని ఆమోదించారు. ఇప్పటినుండి తెలుగుదేశం పార్టీకి కొండస్వామికి ఎటువంటి సంబంధం లేదని ప్రకటించారు.

# కూనంనేనికి టిడిపి మద్దతు





- ప్రశ్నించేవారు అసెంబ్లీలో ఉండాలి
- ప్రధాన పోటీ దారులు ఇద్దరూ ప్రజా కంటకఉలఏ
- పేదల పక్షపాతి కూనంనేని గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం
- టిడిపితోపాటు కాంగ్రెస్ టిజేఎస్ నాయకుల మద్దతు

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 17 (మనం ప్రతినిధి)** కాంగ్రెస్, టిజేఎస్, ప్రజాపంథా, పార్టీలు బలపరిచిన కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ సిపిఐ పార్టీ అభ్యర్థి, సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు తెలుగుదేశం పార్టీ మద్దతు ఇస్తుందని శుక్రవారం కొత్తగూడెంలోని సూర్య పాలస్ మీటింగ్ హాలులో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తెలుగుదేశం నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వక్తలు మాట్లాడుతూ, ప్రస్తుతం కొత్తగూడెం నియోజకవర్గంలో పోటీ పడుతున్న ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు ప్రజా కంటకులేనని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రస్తుత అభ్యర్థి ఒకరు ఎంఎల్ఏగా గెలవకముందు పాల్వంచ కంకర మిల్లులో కంకర ఒక ట్రిప్పు 13 వందలు ఉండేదని, ఆయన ఎంఎల్ఏ అయిన తరువాత అదే ట్రిప్పు 3 వేల రూపాయలకు పెరిగిపోయిందని, ఈ పెంపు వెనుక కోట్ల రూపాయల ధనం చేతులు మారిందని టిడిపి నాయకులు ఘాటుగా విమర్శించారు. ప్రస్తుత ఎంఎల్ఏ తనయుడు హత్యా రాజకీయాలకు, రౌడీ రాజకీయాలకు కేరాఫ్ గా నిలిచిపోయాడని ఈయన ఘనకార్యాలు రాష్ట్రంలోనే సంచలనంగా మారిందని విమర్శించారు. మరో వ్యక్త మాట్లాడుతూ, 2009 లో తెలుగుదేశం పార్టీ కూనంనేనికి సంపూర్ణ మద్దతు తెలిపి గెలిపించిందని, అనంతరం ఆయన ఓటమి పాలైనప్పటికీ, పేద ప్రజలకు అండదండగా నిలిచే ఉన్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ఎన్నో పరిశ్రమలు మూతపడ్డా పట్టించుకున్న నాథుడే లేడని విమర్శించారు. బయ్యారం ఉక్కు గనుల ఉసే లేదని, సింగరేణి కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహిస్తే ఓటమి పాలవుతామన్న భయంతో ఎన్నికలు నిర్వహించలేదని విమర్శించారు.

కొత్తగూడెంలో అభివృద్ధి జరిగింది నా హయాంలోనే

**- సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి జరిగింది తన హయాంలోనేనని సిపిఐ పార్టీ అభ్యర్థి, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి జరిగిందంటే అది కేవలం తన హయాంలోనేనని, టూరిజం హోటల్ కాని, మెడికల్ కాలేజీ కానీ, తన హయాంలో అంకురార్పణ జరిగిందని తెలిపారు. మాజీ ఎంఎల్ఏ జలగం అధికారంలో ఉన్నపుడు వందల ఎకరాల భూములు అసైన్ భూములుగా చూపించి పేద మధ్యతరగతి వర్గాల ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేశారని కూనంనేని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు, ఇల్లందు బైపాస్ రోడ్డు, రుద్రంపూర్ బేతంపూడి రోడ్డు, పాండురంగాపురం, యానం బైలు, పేటచెరువు బ్రిడ్జిలు తన హయాంలోనే జరిగాయని కూనంనేని తెలిపారు. పాత పాల్వంచ ప్రస్తుత ఎమ్మెల్యే ఇంటి చుట్టూ ఉన్న రోడ్లు తన హయాంలోనే వేయించిన రోడ్లని కూనంనేని తెలిపారు. సిఎస్ఆర్ పాలసీ ద్వారా ఏడాదికి మూడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కూడా తన హయాంలోనే జరిగాయని సాంబశివరావు తెలిపారు. మంత్రిని కావాలంటే తనకు పెద్ద పనికాదు. మంత్రి కావాలంటే తనకు పెద్ద పని కాదని కూనంనేని సాంబశివరావు తెలిపారు. పార్టీ మారితే మంత్రి పదవి సంపాదించడం తనకు పెద్ద పని కాదని సంస్థలో తెలిపారు. టిడిపి అంటే కేవలం కమ్మల పార్టీ కాదని టిడిపిలో బీసీలు ఎస్సీలు అత్యధిక సంఖ్యలో ఉన్నారని సాంబశివరావు తెలిపారు. ప్రశాంతమైన కొత్తగూడెం నియోజకవర్గ కావాలంటే తనను గెలిపించాలని సాంబశివరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కొండ స్వామి, అనంత రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము చౌదరి, చింతలపూడి శేఖర్, టీజేఎస్ నాయకులు, సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి సాబీర్ పాష తదితరులు పాల్గొన్నారు.

# నాగుల చవితి పండుగ పూజలు





**ఇల్లందు, నవంబర్ 17 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలు శుక్రవారం చెరువు కట్ట ప్రాంగణంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో నాగుల చవితి వేడుకలు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించుకునేవారు. వేకువ జామునే నిద్ర మేల్కొని కాల కృత్యాలు ముగించుకొని ఐదున్నర ఆరు గంటల లోపే పుట్టకు పాలు పోయడానికి భక్తులు తండోపతండాలుగా వేంచేసేవారు కానీ ఈ సంవత్సరం పుట్టకు పాలు పోవడానికి అంతంతమాత్రంగా ప్రజానీకం భక్తులు రావడం ఆశ్చర్యకరంగా మారిన విశేషం ప్రతి సంవత్సరం తండోపతండాలుగా పట్టణ గ్రామీణ ప్రాంతం శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి పాలాభిషేకం చేస్తూ కోడిగుడ్లు సమర్పిస్తూ పళ్ళు పూలు పసుపు కుంకుమల తో పూజ చేసి ధూప దీప ప్రత్యేక చలివిడి నువ్వుల పొడి నైవేద్యాలను శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి సమర్పించుకుంటారు.. కానీ ఈ సంవత్సరం ప్రజలు అతి తక్కువ సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించుకున్నారు. రాను రాను ప్రజల్లో భక్తి భావం తగ్గిపోతుందో లేక హిందువుతత్వం సన్నగిల్లి పోతుందో తెలవదు కానీ తండోపతండాలుగా వచ్చే భక్తులు కాస్త పదుల సంఖ్యలో రావడం గమనార్హం ఒక పెద్దమ్మ తల్లి గుడి కి వేలాది మంది భక్తులు వచ్చి ధూప దీప నైవేద్యాలు సమర్పించుకొని తమ మొక్కులు చెల్లించుకునేవారు. ఏది ఏమైనప్పటికీ ఈ పండగ విశిష్టత మహోత్సవం పై ఇల్లందు పాత శివాలయం కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణాదేవి సమేత ఆలయ అర్చకులు వేదాంతం లక్ష్మీనరసింహచార్యులు తెలిపిన వివరాలు నాగుల చవితి విశిష్టత..దీపావళి తరువాత వెంటనే వచ్చే చక్కటి పండుగ 'నాగుల చవితి'. కార్తీక మాసం శివకేశవులకే కాక సుబ్రహ్మణ్యస్వామికి కూడా విశేషమైనదిగా చెప్పుకోవచ్చును. ఈ మాసం పేరే కార్తికేయుని ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. అందుచేత ఈ మాసం లోని శుద్ధ చవితినాడు సర్పరూప సుబ్రహ్మణ్య స్వామిని పూజించాలి. ఈ రోజును 'నాగుల చవితి', 'మహా చతుర్థి'అంటారు. ఈ రోజు పచ్చి చలిమిడి, చిమిలి చేసుకుని, ఆవు పాలు, పూలు, పళ్ళు కూడా తీసుకుని, పాము పుట్ట దగ్గరకు వెళ్ళి, నాగదేవతకు దీపారాధన చేసి, పూజ చేసి, పుట్ట కన్నులలో ఆవు పాలు పోసి, చలిమిడి, చిమిలి కూడా వేసి, రెండు మతాబులు, కారపువ్వులు లాంటివి వెలిగించుకుంటారు. పుట్ట దగ్గరకు వెళ్ళటం అలవాటు ఆచారంలేని వారు ఇంట్లోనే పూజా ప్రదేశం లో గోడకిచిమిలి నాగేంద్రుడు, చలిమిడి నాగేంద్రుడుని పెట్టుకుని, పూజ చేసుకుని, పాలు పోసి,చలిమిడి, చిమిలి, పాలు, పళ్ళు నైవేద్యం పెట్టుకుంటారు. ఇలా గోడ మీద నాగేంద్రుడిని 'గద్దె నాగన్న' అని భక్తి తో పిలుచుకుంటారు. సంతానం కోసం ప్రార్ధన చేయాలంటే సుబ్రహ్మణ్య స్వామినే వేడుకోవాలి. ఎందుకంటే వినాయకుడు విఘ్నాధిపతివలెనే సంతాన సంబంధమైన సమస్యలనుపరిష్కారం చేసేది సర్పరూప సుబ్రహ్మణ్య స్వామియే అని భక్తుల నమ్మకం! దేశమంతట పలు దేవాలయల్లో మెలికలతో ఉన్న నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి. ఈ నాగుల చవితి నాడు నాగేంద్రునీ శివభావముతో అర్పిస్తే సర్వరోగాలు పోయి సౌభాగ్యవంతులవుతారని భారతీయుల నమ్మకం. ఈ దిగువ మంత్రాన్ని స్మరిస్తూ! "పాహి పాహి సర్పరూప నాగ దేవ దయామయా!సత్సంతాన సంపత్తిం!దేహిమే శంకర ప్రియా !అనంతాదిమహానాగరూపాయ వరదాయచ! తుభ్యం నమామి భుజగేంద్ర! సౌభాగ్యం దేహిమే సదా!..శరవణ భవ శరవణ భవ శరవణ భవ పాహిమాం! శరవణ భవ శరవణ భవ శరవణ భవ రక్షమాం! నాగుల చవితిని భక్తిశ్రద్ధలతో చేసుకుంటే సర్వ పాపాలు పోతాయి. అంతే కాకుండా రాహు కుజ దోషాల నుండి విముక్తి పొందుతారు. వివాహం కానీ కన్యలు నాగుల చవితిచేసుకుంటే శీఘ్ర వివాహం జరుగుతుందని నమ్ముతారు. సంతానం లేని వారికి సంతాన యోగం కలుగుతుందని, మానసిక రుగ్మతలున్న వారికి మనోక్లేశం తొలిగి, ఆరోగ్య వంతులవుతారనీ, చెవి సంబంధించిన వ్యాధులు, చర్మ వ్యాధులు తొలిగి, పరిపూర్ణ ఆరోగ్యవంతులవుతారనీ భక్తులు నమ్ముతారు. అందుకే పుట్ట మన్నును శ్రద్ధగా చెవులపై ధరిస్తారు. యోగసాధన ద్వారా కుండలనీశక్తి నిఆరాధించడమే నాగులచవితి ! ఈ మానవ శరీరమనే పుట్టకు తొమ్మిది రంధ్రాలు ఉంటాయి. వాటినే నవరంధ్రాలు అంటూ ఉంటారు. మానవ శరీరంలో నాడులతో నిండివున్న వెన్నెముకను 'వెన్నుబాము' అని అంటారు. అందు కుండలినీశక్తి మూలాధారచక్రంలో "పాము" ఆకారమువలెనే వుంటుందని "యోగశాస్త్రం" చెబుతోంది...ఇది మానవ శరీరంలో నిదురిస్తున్నట్లు నటిస్తూ! కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే విషాల్ని గ్రక్కుతూ, మానవునిలో ' సత్వగుణ' సంపత్తిని హరించి వేస్తూ ఉంటుందని ..అందుకు నాగుల చవితి రోజున ప్రత్యక్షంగా విషసర్పపుట్టలను ఆరాధించి పుట్టలో పాలు పోస్తే మానవునిలో ఉన్న విషసర్పం కూడా శ్వేతత్వం పొంది, అందరి హృదయాలలో నివశించే 'శ్రీమహావిష్ణువు"కు తెల్లని ఆదిశేషు వుగామారి శేషపాన్పుగా మారాలని కోరికతో చేసేదే ...ఈ నాగుపాము పుట్టలో పాలు పోయడంలో గల అంతర్యమని చెప్తారు. దీనినే జ్యోతిష్య పరంగా చూస్తే!కుజ, రాహు దోషాలున్నవారు, సాంసారిక బాధలున్నవారు, ఈ కార్తీకమాసంలో దినమంతా ఉపవాసము ఉండి నాగపూజ చేయుటలోచేకూరే ప్రయోజనాలు రెండు ప్రధానంగా. పామును చంపిన పాప పరిహారం, ఆ పాపం వంశానికి తగులకుండాఉ ండటం. తైత్తిరీయసంహిత నాగపూజావిధానాన్ని వివరించింది. వేపచెట్టు / రావిచెట్టు మొదట నాగవిగ్రహం ఉండటం పరిపాటి. ఈ విగ్రహాన్ని రెండు పాములు పెనవేసుకున్న ఆకారంతో తీరుస్తారు. ఈ రెండు పాములే ఇళా, పింగళా కి ప్రతీకలు. నాగులను సంతానం కోసం పూజించటం సంప్రదాయం. విప్పిన పడగతో, శివలింగంతో 8వంకరల సర్పవిగ్రహం సుషుమ్నానాడికి, ఊర్ధ్వగామి అయిన కుండలినికి సంకేతం. నాగులచవితి రోజు పాములపుట్ట దగ్గరకి వెళ్ళి, పత్తితో వస్త్రాలు, య్ఙుపవీతాల వంటి నూలు దారాలతో పుట్టలను అలంకరించి, పూజ చేసి, పుట్టలో పాలు పోయడం ఆనవాయితీ. సర్పం మండలాకారం లేక పూర్ణవృత్తం, పూర్తి శూన్యం, ఈ పూర్ణంలో పూర్ణం తీసివేస్తే శేషమూ పూర్ణం. ఆ శేషమే ఆదిశేషంగా, అనంతమనే శేషశాయిగా, విష్ణువుకి తల్పంగా ఏర్పడింది అని అంటారు. సుబ్రహ్మణ్యస్వామి ఆరాధనలో కూడా సర్పం ఉంటుంది. మరోవిధంగా చెప్పాలంటే, మన శరీరమే నవరంధ్రాల పుట్ట, అందులోని పాము (కుండలనీశక్తి) ని ఆరాధించడమే నాగులచవితి. ఈ పుట్టలో అడుగున మండలాకారంలో చుట్టలు చుట్టుకుని పడుకున్న పాము(కుండలనీశక్తి) కామోద్రేకాలతో విషాన్ని కక్కుతూ ఉంటుంది, పాలు అనే యోగసాధన ద్వారా ఆ విషాన్ని హరించవచ్చు, అనేది ఈ నాగులచవితిలోని అంతరార్థం....కార్తీకమాసంలో సూర్యుడు కామానికి, మృత్యువుకూ స్థానమైన వృశ్చికరాశిలో సంచరిస్తాడు. ఈ కాలాన్ని, మృత్యువునూ జయించడానికి ఋషులు, యోగులు చేసే నాగారాధన, సిద్ధి సాధనా కాలమే కార్తీకమాసం. నాగుల చవితి సందర్భంగా అపురూపమైన సర్ప గాయత్రి.. ఓం మహా సర్పాయ విద్మహే. బహు రక్షాయ ధీమహితన్నో పిత్ర ప్రచోదయాత్ బబ అలాగే ఈ 9 నాగుపాముల పేర్లూ చెప్పి పుట్టలో పాలు వేయాలి.

**ఓమ్ అనంత నాగాయ నమః**
**ఓమ్ శేష నాగాయ నమః**
**ఓమ్ వాసుకి నాగాయ నమః**
**ఓమ్ తక్షక నాగాయ నమః**
**ఓమ్ కులుకి నాగాయ నమః**
**ఓమ్ కర్కోటక నాగాయ నమః**
**ఓమ్ శంఖ పాల నాగాయ నమః**
**ఓమ్ పద్మనాబాయ నమః**
**ఓమ్ మహాపద్మ నాబాయ నమః**

అలాగే నిత్యం పఠించవలసిన సర్పశ్లోకం. అనంతం వాసుకిమ్ శేషం. పద్మనాభంచ కంబళం శంఖపాలం ధృతరాష్ట్రం తక్షకమ్ కాళీయం తథా బబ ఏతాని నవనామాని నాగానాంచ మహాత్మనాం బసాయంకాలే పఠేనిత్యం ప్రాతఃకాలే విశేషతః బబతస్య విషభయం నాస్తి సర్వత్రవిజయీ భవేత్ బబఈ శ్లోకాన్ని నిత్యం సాయంకాలంలో పఠించదగ్గది. ప్రాతఃకాలంలో పఠించడం విశేషం. ఈ శ్లోకాన్ని నిత్యం పఠించేవారికి విషభయం ఉండదు. అన్నింటా విజయమే లభిస్తుంది. ఓం శ్రీ నాగ రాజయ నమః






# సింగరేణి ప్రాంతంలో వనమా ఎన్నికల ప్రచారం





**భద్రాద్రి కొత్తగూడెం 17 (మనం ప్రతినిధి) :** ఎన్నికల ప్రచారంలో భాగంగా వనమా వెంకటేశ్వర రావు శుక్రవారం రోజు జీకే ఓ సి పి, పీవీకే 5గని , ఏరియా వర్షాప్ గేట్ బయట టిబిజికెఎస్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మికులను ప్రత్యక్షంగా కలుసుకొని ఓటు ను అభ్యర్థించడం జరిగినది. టిబిజికెఎస్ కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అధ్యక్షతన జరిగిన కార్నర్ మీటింగులో వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల మీద వున్న ప్రేమ, గౌరవం తో, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర వహించిన సింగరేణి కార్మికులు మీద వున్న అభిమానంతో అనేక హక్కులు, సౌకర్యాలు సింగరేణిలో అమలు చేస్తున్నారు. ఇక నేను ఇక్కడే పుట్టిన ఈ ప్రాంతం వాడిగా కేజీఎం ఏరియా కార్మికులకు ఏ కష్టం వచ్చిన ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ కష్టాలను, ఆపదలను తొలగించడానికి ముందుండి పోరాటం చేసిన సందర్భాలు అనేకం వున్నాయి. 20సంవత్సరాల క్రితం 5బి గనిని మూసివేయాలని యాజమాన్యం ప్రయత్నిస్తే నేను ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆ మైన్ కాపాడడం జరిగినది. అదేవిదంగా వీకే 7మైన్ ముసివేస్తే ఆ మైన్ కార్మికులు ఇతర ఏరియా లకు ట్రాన్సవర్ కాకుండా ఇక్కడే సర్దుబాటు చేయించడం జరిగినది. వీకే ఓసీ ప్రభావిత గ్రామాల ప్రజలకు ఇంటి స్థలాలు ఇప్పించడం జరిగినది. కనుక ఈ ఏరియాలో కార్మికులను ఓటు అడిగే హక్కు నాకే వుంది అని తెలియ జేస్తున్నాను. ఇకనుండి కార్మికులకు ఏ సమస్య వచ్చిన ముందుండి పరిస్కారం చేస్తానని నన్ను గెలిపించడం ద్వారా కెసిఆర్ గారిని మూడోసారి ముఖ్య మంత్రిగా చేయడంకోసం కార్మికులందరూ కారు గుర్తుపై ఓటు వేయాలని కార్మికులను కోరడం జరిగినది. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, కొత్తగూడెం నియోజక వర్గ అధికార ప్రతినిధి జే వీ ఎస్ చౌదరి,చుంచుపల్లి ఎం పి పి బాధవత్ శాంతి,టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, 11మెన్ కమిటీ మెంబెర్ కాపు కృష్ణ, అబ్దుల్ ఉమర్, పిట్ సెక్రటరీ లు చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎస్ కె గౌస్, తొగారు రాజశేఖర్, గోపు కుమార్ పోశం శ్రీని, గడప రాజయ్య, బుటిక రాజేశ్వర్ రావు, మోహన్ రెడ్డి, జల్లి కిరణ్, సకినాల సమ్మయ్య,సవీర్, సాగర్, శంకర్ బాబు, రమాకాంత్, అజీమ్, వేణు, భరత్, నరసింహారావు, టిబిజికెఎస్ నాయకులు బి ఆర్ ఎస్ నాయకులు మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రాచలం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావునా.. తాతా మధునా?

**భద్రాచలం, నవంబర్ 17 (మనం న్యూస్) :** భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావా...! ఎమ్మెల్సీ తాత మధు నా ...? అని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. తెల్లం వెంకట్రావుకి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుంచి ఎన్నికల ఇన్చార్జి గా తాత మధు వచ్చేంతవరకు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు అని ప్రచారం జరిగింది. ప్రజలు కూడా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఈసారి ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్న తరుణంలో, భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జిగా ఎమ్మెల్సీ తాత మధు ని నియమించిన నేపథ్యంలో ఎమ్మెల్సీ తాత మధుకి భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎలాంటి పరిచయాలు లేవు. ఈ నియోజకవర్గంలో నుంచి ప్రజాప్రతినిధులు తనకు ఓటు వేసి గెలిపించిన స్థానిక ప్రజా ప్రతినిధులు ఎవరో కూడా తెలియని పరిస్థితి. నియోజకవర్గంలో ఏల్లలు తెలియని వ్యక్తి. కనీసం 10 మంది కూడా ఈ ప్రాంత వాసులకు ఎమ్మెల్సీ తాత మధు తెలియదు .ఎమ్మెల్సీ కి భద్రాచలం లోని ప్రజలు, నాయకులు ఎవరో కూడా తెలియని పరిస్థితులు భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జిగా అధిష్టానం ఆయన్ని నియమించింది. ఇన్చార్జిగా ఉండి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు విజయాన్ని కాంక్షిస్తూ, వ్యూహ, ప్రతి వ్యూహం రచించి గెలుపు కోసం ప్రణాళికలు రచించి అమలు చేయాలి . కానీ ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు విజయం కోసం పనిచేయకుండా తన ఇమేజ్ను పెంచుకునేందుకు ప్రతి సమావేశాల్లోనూ, ప్రచారంలోనూ, విలేకరుల సమావేశంలోనూ అన్ని తానే అనే విధంగా వ్యవహరిస్తున్న తీరు పట్ల ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవేదన




చెందుతున్నారు.తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటాలు చేసిన ఉద్యమకారులను, పార్టీ నాయకులను, కార్యకర్తలను దూరం పెడుతూ తన అనుకూలమైన వ్యక్తులను ఖమ్మం నుంచి పిలిపించుకొని భద్రాచలంలో రాజ్యం చేస్తూ అన్ని తానే అనే విధంగా వ్యవహరించడం పట్ల కార్యకర్తలు ,నాయకులు మీడియా ముందు వాపోతున్నారు. ఈ పరిమానాలను గమనిస్తున్న అభ్యర్థి చేసేదేమీ లేక ఒంటరిగానే గ్రామాల్లో తిరుగుతూ తన విజయం కోసం సాయశక్తుల పోరాడుతున్నారు. ఒకరిని నమ్ముకునే బదులు తనంతట తానే ప్రచారం చేసుకుంటూ విజయాకి పునాదులు వేసుకుంటున్న తెల్లం వెంకట్రావు. ఏది ఏమైనా ఇలాంటి కష్టం ఏ అభ్యర్థికి రాకూడదని ఆ పార్టీ నాయకులు ,కార్యకర్తలు కోరుకుంటున్నారు.

# తెలంగాణ ప్రజలకు అండ బిఆర్ఎస్ జండా

**ఆళ్లపల్లి, నవంబరు 17 (మనం న్యూస్) :** సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి తీసుకువస్తాయని ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ పథకాలలో దేశంలోనే ప్రథమ స్థానానికి రావడానికి ముఖ్య కారణం సీఎం కేసీఆర్ అని ప్రజల వారిని ఇప్పుడు మర్చిపోరని అన్నారు. శుక్రవారం ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా సాగించారు, తొలుత అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ కి వ్యతిరేకంగా



ఏకమవుతున్న శత్రువుల నాటకాలకు సమయం ఎంతో లేదని కేవలం 14 రోజుల్లో ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ఓటు ద్వారా చూపించలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడపకు చేర్చే బాధ్యత బిఆర్ఎస్ శ్రేణులదేనని అన్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్లోకి వాళ్ళ కుటుంబాలను బిఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. అనంతరం లో పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భవాని శంకర్, ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావు, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వేమూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎస్కె బాబా, రెండో వార్డ్ సభ్యులు మహమ్మద్ ఖయ్యూం, ప్రచార కార్యదర్శి ప్రవీణ్ కుమార్ వర్మ, హఫీజ్, ఆరిఫ్, యువజన విభాగం అధ్యక్షుడు కొమరం సతీష్, కోపరేట్ చైర్మన్ రామయ్య, మండల నాయకులు వేమూరి సత్యం, కీసరి నరేష్, దొడ్డి రాము, వేమూరి రమేష్, కృష్ణ, సాంబయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న ప్రచారం



**ఇల్లందు, నవంబర్ 17 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణ పరిధిలోని 22వ వార్డులో శుక్రవారం అంకెపాక నవీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపును కాంక్షిస్తూ మురంగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల తెలంగాణా రాష్ట్ర పర్యటనకు వచ్చిన.సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరిస్తూ,రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కే దక్కుతుందనిఅన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రతీ గ్రామంలో పదుల సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ,108 తదితర వైద్య సేవలు అందించిన గొప్ప పార్టీ కాంగ్రెస్ అని,ఈ ఐదేళ్లలో ఇల్లందు నియోజకవర్గానికి ఎన్ని డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు చేశారో తెలపాలన్నారు.ఇటీవల కాలంలో ఓటమి భయంతో కొంతమంది నాయకులు చేస్తున్నటువంటి చిల్లర మాటలు,వెకిలి చేష్టలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని,రాబోయే ఎన్నికల్లో చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వార్డు నాయకులు ఆలేటి ఆనందరావు(చిన్ని) .మనరాజ్. భరత్ .గణేష్ .యూత్ నాయకులు శేఖర్. అవినాష్. చందు. చైతన్య. లక్ష్మి. సుజాత .వరలక్ష్మి. స్పందన. తదితరులు పాల్గొన్నారు.

## మోకాళ్ళ కృష్ణను గెలిపించండి



**ఇల్లందు, నవంబర్ 17 (మనం న్యూస్) :** ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీల అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ కృష్ణ కుండ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోకాళ్ళ రమేష్ ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఆదివాసి, గిరిజన, పేదప్రజల కొరకు జీవితాలను బలిత్యాగంచేస్తున్న సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీలో చురుకైన కార్యకర్తగా నిజాయితీతో మాణిక్యారం పంచాయతీ సర్పంచిగా 15 ఏండ్లుగా పనిచేస్తున్న మోకాళ్ళ కృష్ణ జెండాలు మార్చి ద్రోహం చేయకుండా కష్టజీవుల పక్షాన నిలిచి ప్రజలకు సేవ చేస్తున్నాడని ఆయనవివరించారు. పోడుభూముల సాధన, భూస్వాముల భూములను పేద ప్రజలకు పంచిన చరిత్ర న్యూడెమోక్రసీ పార్టీకి ఉందని, గత 30 ఏళ్లుగా ప్రజల కొరకు పనిచేస్తున్న సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ బ్యానర్ పై కామ్రేడ్ మోకాళ్ళ కృష్ణ పోటీ చేస్తున్నందున గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యదర్శి మోకాళ్ళ సుగుణ, నాయకురాలు చీమల సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

మనం

# మహబూబాబాద్

## కాంగ్రెస్ కావాలా? 24 గంటలు కరెంటు కావాలా తేల్చు కోవాలి

**గార్ల, నవంబర్ 17 (మనం న్యూస్) :** రైతులకు సాగు నీరు అందించేందుకు 24 గంటలు ఉచిత విద్యుత్ సీఎం కేసీఆర్ ప్రభుత్వం అందిస్తుందని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు గంటలే కరెంటు ఇస్తారని కాంగ్రెస్ కావాలో? 24 గంటలు కరెంటు కావాలో? తేల్చుకోవాల్సింది ప్రజలేనని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా అన్నారు. బిఆర్ ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియా విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని మద్దివంచ, కొత్త తండా, పులి గట్టు తండా, రాంపురం, బుద్ధారం, గండితండా,మర్రిగూడెం తదితర గ్రామాలలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జోరుగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచార సభలో ఎమ్మెల్యే హరిప్రియా మాట్లాడుతూ తాను గతంలో ఏ ఎమ్మెల్యే చేపట్టని విధంగా మండలంలో పల్లె నిద్ర పాదయాత్ర చేసి అన్ని గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడం జరిగిందని, అన్ని గ్రామాలలో సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని చెప్పారు.రాంపురం, మద్దివంచ పంచాయతీలలో ఉన్న గ్రామాలకు ప్రధాన సమస్యగా ఉన్న చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంకు నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన సైతం చేయడం జరిగిందని అన్నారు.రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న సియం కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత కరెంటు,రైతు భీమా,రైతు బంధు ఇవ్వడంతో పాటు మరోసారి అధికారంలోకి వస్తే వ్యవసాయ కూలీలకు 5 లక్షల రూపాయల భీమా అందిస్తుందని చెప్పారు.అభివృద్ధికి-డబ్బుకి మధ్య జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కాంగ్రెస్ హామీలను నమ్మి ఓట్లు వేసి ప్రజలు మోసపోవద్దని కోరారు. గతంలో ఎమ్మెల్యేగా గెలిచి మండలానికి ఏం అభివృద్ధి చేశారు అని ప్రశ్నించారు.ఎవరు ఎన్ని అబద్ధాలు, అసత్యాలు ప్రచారం చేసిన




డిసెంబరు 3న రాష్ట్రంలో పింక్ జెండా ఎగరునుందని సియం కేసీఆర్ మూడవ సారి గెలుస్తారని, నియోజకవర్గంలో మొదటి సారి బిఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.గార్ల మండల పరిధిలోని వైఎస్ఆర్ టిపి పార్టీకి చెందిన కార్యకర్తలు నాయకులు ఆపార్టీ జిల్లా అద్యక్షులు లక్కినేని సుధీర్ బాబు ఆద్వర్యంలో భారీ సంఖ్యలో ఎమ్మెల్యే హరిప్రియా సమక్షంలో బిఆర్ ఎస్ పార్టీ లో చేరి పార్టీ కండువ కట్టుకున్నారు. అయా గ్రామాలలో హరిప్రియా మహిళలు హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అంగోత్ బిందు, ఎంపిపి మూడ్ శివాజీ, ఎంపిటీసి శీలం శెట్టి రమేష్,సర్పంచ్ లు భూక్య బుజ్జి,గుగులోత్ తారాబాయి, బి.శ్రీను, బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, నాయకులు ఎల్.ఉమేష్, పి.రాధాకృష్ణ, బి.మురళి, లచ్చు,బి.బాలు, వెంకటేష్, వి.వెంకటేశ్వర్లు, కో-అప్షన్ సభ్యులు ఖదీర్, రాంపురం ఉప సర్పంచ్ యడపల్లి నవత తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన రెడ్యా నాయక్

భూక్యా మంగ్యా నాయక్ రాకతో కాంగ్రెస్ లో ఫుల్ జోష్

అరాచక పాలన అంతమే లక్ష్యం

గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ

**డోర్నకల్, నవంబర్ 17 (మనం న్యూస్) :** డోర్నకల్ మండల కేంద్రంలోని వెన్నారం శివారు రాముతండా గ్రామంలోని సుమారు 100కు పైగా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరిన గుగులోతు రెడ్యా నాయక్ (రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు), భూక్య మంగ్యా నాయక్, డాక్టర్ రామచంద్రనాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా ఈ సందర్భంగా భూక్య మంగ్య నాయక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ వ్యతిరేక విధానాల వల్లే తాము కాంగ్రెస్ పార్టీ చేరుతున్నామని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు ప్రజలకు మేలు చేకూరుస్తాయన నమ్మకంతో తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలియజేశారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రెడ్యా నాయక్ తమ గ్రామానికి ఎలాంటి అభివృద్ధి చేకూర్చలేదని. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే తమ గ్రామానికి అభివృద్ధి జరిగిందని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత



అయినా తమ అభివృద్ధి చెందుతుందని అనుకున్నామని తమ గ్రామానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని గ్రామంలో ఉన్న కొంతమంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రమే అభివృద్ధి చెందారని ఏమైనా ప్రశ్నిస్తే వాళ్లు కాంగ్రెస్ వాళ్లని వారిపై ఎమ్మెల్యే రెడ్యా నాయక్ కు తప్పుడు సమాచారాన్ని ఇచ్చేవారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం బానోతు రాందాస్ బానోతు నాయక్ చిన్న నాయక్ గుగులోతు వినోద్ నాయక్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు లకావత్ వీరు నాయక్ వీరి ఆధ్వర్యంలో గ్రామం నుండి 100కు పైగా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## ఓటర్ సమాచార స్లిప్పులను సంబంధిత ఓటర్ కే అందజేయాలి

కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్ నవంబర్ 17 (మనం ప్రతినిధి) :** ఓటర్ సమాచార స్లిప్పులను నేరుగా సంబంధిత ఓటర్లకే అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఈనెల 30 వ తేదీన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని రామచంద్రపురంలో పంపిణీ చేస్తున్న ఓటర్ సమాచార స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రామచంద్రపురం కాలనీ లోని పనికర మహేష్ వల్లంల శ్రీను వల్లంల ఆంజనేయులు గంద్రపాటి కుమార్ గంద్రకోటి ఇండ్లలో అందజేస్తున్న ఓటర్ సమాచార స్లిప్పుల సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉన్నారా ఈనెల 30వ తేదీన పోలింగ్ ఉన్నట్లు తెలుసా వంటి పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అందులో 90 సంవత్సరాలు పైగా ఉన్న గాదె రాజమ్మ తో కలెక్టర్ మాట్లాడారు ఓటు హక్కు ఎన్నిసార్లు వినియోగించుకున్నారు ఎప్పటినుండి వినియోగించుకున్నారు అని



ప్రశ్నించారు. గాదె రాజమ్మ స్పందించి తప్పనిసరిగా ఓటు వినియోగించుకుంటున్నానని కలెక్టర్ కి తెలియజేశారు. అనంతరం ఎన్నికల సిబ్బంది చేత ఓటర్ గైడ్ సి విజిల్ యాప్ వంటి పత్రాలను ఓటర్ సమాచార స్లిప్పుతో పాటు ఓటర్లకు అందజేశారు. కలెక్టర్ వెంట మహబూబాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అలివేలు సహాయ రిటర్నింగ్ అధికారి భగవాన్ రెడ్డి డిటి బషీర్ ఆర్ ఐ కృష్ణ ప్రసాద్ బిఎల్ఓ రోజా తదితరులు ఉన్నారు.

## 20న జరిగే ముదిరాజ్ ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి



**తొర్రూరు, నవంబర్ 17 (మనం న్యూస్) :** ఈనెల 20న తొర్రూరు డివిజన్ కేంద్రంలో ముదిరాజ్ సంఘం చైర్మన్, డిప్యూటీ కౌన్సిలర్ బండ ప్రకాష్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మద్దతుగా ముదిరాజ్ ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ సంఘం రాష్ట్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర మాజీ సైనిక్ అధికారి డాక్టర్ కర్నకల్ బిక్షపతి పిలుపునిచ్చారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మంత్రి ఎర్రబెల్లి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో ముదిరాజ్ లు సుమారు 50 వేల ఓట్లు కలిగి ఉన్నారని, ఎర్రవెల్లి దయాకర్ రావు గెలుపులో ముదిరాజుల ఓట్లు కీలక మన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో ముదిరాజులు దయాకర్ రావు గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. త్వరలో నిర్వహించే ముదిరాజ్ ఆశీర్వాద మహాసభ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్, ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ కన్వీనర్ బికుడు రాములు, నాయకులు కట్ల సదానందం, మామిండ్ల శోభన్ బాబు, గంధం చంద్ర మూర్తి, రెడ్డబోయిన మహేష్,రాములు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వినియోగించుకోవడంలో యువత సత్తా చాటాలి



**మహబూబాబాద్, నవంబర్ 17 (మనం ప్రతినిధి) :** ఓటు హక్కు వినియోగించుకోవడంలో యువత ప్రతిభ కనబరచాలని 100% నమోదు చేసి సత్తా చాటాలని అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ పిలుపునిచ్చారు.శుక్రవారం ఎన్టీఆర్ స్టేడియంలో భారత ఎన్నికల సంఘం మాదేశాల మేరకు ఓటర్ల అవగాహన చైతన్య కార్యక్రమంను పురస్కరించుకొని చేపడుతున్న స్వీప్ ప్రచార కార్యక్రమం లో భాగంగా యువతను ఉత్తేజపరిచేందుకు పలు క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొని యువత తో కబడ్డీ క్రీడలో పాల్గొని ఉత్తేజ పరిచారు. యువత క్రీడలకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో అంతకంటే ఓటు హక్కు వినియోగించుకోవడం భాధ్యత తో కూడుకున్నదన్నారు. సమాజ చైతన్యానికి, నవసమాజ పునర్నిర్మాణం కు ఓటు హక్కు వినియోగించుకోవడం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలియని వారందరికీ చెప్పాలని 100 శాతం ఓటుహక్కు వినియోగించుకునేలా యువత భాధ్యత తీసుకోవాలన్నారు. యువత తో ప్రజాస్వామ్యం విలువలను కాపాడతామని నిస్వార్థంగా ఈ మహాయజ్ఞంలో భాగస్వాములం అవుతామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్ కుమార్, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను సన్మానించిన కమిటీ సభ్యులు

**హైదరాబాద్, నవంబర్ 17( మనం న్యూస్) :** శుక్రవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ చేంజ్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ ఈరోజు ఎస్సీ కార్పొరేషన్ హెడ్ ఆఫీస్ లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై నరోత్తం ను హృదయపూర్వకంగా ఉద్దేశపూర్వకంగా కలిసిన నేషనల్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానం చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎస్సీ కులాలకు వెనకబడ్డ వర్గాల వారికి నిరుపేద వారికి వారి అభివృద్ధికి తోడ్పడాలని దానికి మీరు కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ మెంబర్ దేశ గాని అశోక్ గౌడ్, జహీరాబాద్ కమిటీ మెంబర్ నాగభూషణ్, సభ్యుడు అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కోరం కనకయ్యకి ఘన స్వాగతం పలికిన పల్లెలు

**తండోప తండాలుగా రోడ్లపైకి తరలివచ్చి జేజేలు కొడుతున్న జనం**

**కెసీఆర్ రాష్ట్రాన్ని బార్ల తెలంగాణాగా మార్చారు : కోరం కనకయ్య.**

**గార్ల, నవంబర్ 17 (మనం న్యూస్) :** ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇల్లందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య శుక్రవారం గార్ల మండలంలోని బాలాజీ తండా,నాగరం,శేరిపురం,మర్రిగూడేం,అంకన్న గూడెం, సీతంపేట, చంద్రగిరి, అంజనాపురం, దుబ్బగూడెం, ముల్కనూరు, సత్యనారాయణపురం గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారానికి వెళ్ళిన సందర్భంగా ఆయా గ్రామాల మహిళలు పెద్దయెత్తున తరలివచ్చి హారతులు,పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా కోరం కనకయ్య ప్రసంగిస్తూ తెలంగాణా రాష్ట్రం సిద్ధిస్తే మన బ్రతుకులు బాగుపడతాయనే గొప్ప ఆశయంతో 1200మంది ఆత్మ బలిదానాలు చేసుకుంటే చలించిన సోనియమ్మ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆమోదం తెలిపిందని, దలితున్ని ముఖ్యమంత్రిని చేస్తామని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కెసీఆర్ పాలనలో రాష్ట్ర ఏర్పాటై నేటికీ పదేళ్ళు గడిచినా మన తలరాతలు మాత్రం మారలేదన్నారు.రాష్ట్రంలో ఉద్యోగ సమస్యతో వేలాది మంది నిరుద్యోగులు చనిపోతున్నా పట్టించుకోని కెసీఆర్ మాత్రం తన ఇంట్లో ఐదు గురికి క్యాబినేట్ ఉద్యోగాలిచ్చి విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో గల బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కూడా దోపిడీ దొంగల్లా నియోజకవర్గాల్ని అందినకాడికి దోచుకున్నారని, ఇలాంటి అవినీతి పరుల ఆటలు కట్టించడానికి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని



కోరారు.ఈ సందర్భంగా గార్ల మండల మాజీ ఎంపిపి లాలు నాయక్ పెద్ద ఎత్తున యువత కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి, వైఎస్ఆర్సిపి నాయకురాలు సుజాత మంగలాల్, సిపిఐ గార్ల మండల ఉపాధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్, గార్ల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దనియాకుల రామారావు,పిఎసిఎస్ ఛైర్మెన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్,జెడ్పీటీసీ ఝాన్సీ,సర్పంచులు బన్సీ లాల్, కుంతీ,జానకీరాణి,ఎంపీటీసీలు గుండె బోయిన నాగమణి,బట్టు వెంకట్ లాల్,నాగరాజు,వెంకట్ లాల్,సీనియర్ నాయకులు తాళ్ళపల్లి కృష్ణ గౌడ్,షంశాధ్ భేగం,ఇందుర్తి వెంకట్ రెడ్డి,గుండా వెంకట్ రెడ్డి,భూక్యా నాగేశ్వరరావు,పాషా,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి...**

**తొర్రూరు, నవంబర్ 17 (మనం న్యూస్) :** పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం అమర్ సింగ్ తండా, వెంకటపురం, దుబ్బ తండా,¬ ꠰వుల తండా, అమర్ సింగ్ తండా, కర్కాల, హరిపిరాల గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ – పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమంలో భాగంగా, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యషస్విని రెడ్డి గారికి గారికి బతుకమ్మలతో, బోనాలతో ఘన స్వాగతం పలికిన గ్రామం మహిళలు.అనంతరం నిర్వహించిన సభలో యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం,కేవలం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ బందీ అయింది. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మారుస్తానని చెప్పి, అప్పుల కుప్పగా మార్చిన ఘనత కెసిఆర్ ది. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అరులందరికీ ఆరు గ్యారెంటీ కార్డులు అమలుచేసి మాట నిలబెట్టుకుంటాం. నిన్న సభలో కేసీఆర్ మాట్లాడుతూ గిరిజనులకు గిరిజన బంధువు ఇస్తానని, మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. గతంలో చెప్పిన దళిత బంధు ఏ ఒక్క లబ్ధిదారునికి ఇవ్వకపోగా, ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడానికి గిరిజన బంధు మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. గిరిజన సోదరులకు పెద్దపీట వేసిన పార్టీ కాంగ్రెస్ మన పక్క నియోజకవర్గానికి చెందిన బలరాం నాయక్ గారిని కేంద్రమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ రాబోయే ఎన్నికల్లో ఓటు వేసే



ముందు గిరిజన సోదరులు, ప్రజలందరూ ఒకసారి ఆలోచించాలని,9 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి రాబోయే 15 రోజులు నాకోసం కష్టపడండి, వచ్చే ఐదు సంవత్సరాలు మీకోసం కష్టపడతామన్నారు. ఎమ్మెల్యేగా నేను గెలిచిన తర్వాత నాకు వచ్చే జీతానికి కూడా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం ఉపయోగిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికులు లాగా పని చేయాలన్నారు.

# స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## ఖమ్మం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి

**ఖమ్మం, నవంబర్ 17(మనం బ్యూరో):** స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఖమ్మం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ కమీషనర్, సర్దార్ పటేల్ స్టేడియంలో వాకర్స్, క్రీడాకారులకు ఓటుహక్కుపై చైతన్యం కల్గించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కని అన్నారు. ఓటు విలువైన ఆయుధమని, విలువైన ఓటును ప్రలోభాలకు గురై అమ్ముకోవద్దని, ఈ దిశగా చర్చ జరగాలని, కుటుంబీకులు, గ్రామస్థుల్లో అవగాహన కల్పించి, చైతన్యం తెచ్చే బాధ్యత యువతపై ఉందని అన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు పనిచేసే ప్రజా ప్రభుత్వమే ప్రజాస్వామ్యమని ఆయన తెలిపారు. ఓటు హక్కు విషయంలో దేశంలోని ప్రతి ఒక్కరు సమానమని, అందరికి ఒకే ఓటు ఉంటుందని, అందరికి సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగం ప్రకారం వుంటాయని ఆయన అన్నారు. ఓటర్ జాబితాలో పేరు ఉండి, ఎపిక్ కార్డు రానివారు, వారి గుర్తింపు ధ్రువీకరణ చూపి ఓటు వేయవచ్చన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాల ప్రభావం లేకుండా,



స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో యువత పాలుపంచుకోవాలన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాలు ఏవైనా దృష్టికి వస్తే సి విజిల్ యాప్ ద్వారా అధికారుల దృష్టికి తేవాలన్నారు. సి విజిల్ యాప్ ద్వారా చేసే ఫిర్యాదులో ఫిర్యాదుదారు ఫోన్ నెంబర్, వివరాలు లేకుండా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదుకు 20 నిమిషాల్లో అధికారులు చేరుకొని చర్యలు తీసుకుంటారని, 100 నిమిషాల్లో చర్యలు చేపట్టకపోతే, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేరుకుంటుందని, సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారులు జవాబుదారీతనం వహిస్తారని ఆయన అన్నారు. యువత ఓటు తప్పనిసరిగా వేయాలని, ఓటు వేసే సామాజిక బాధ్యతను ఎప్పటికి మరువకూడదని కమీషనర్ అన్నారు. కమీషనర్ ఈ సందర్భంగా స్టేడియంలో ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటో దిగారు. సంతకాల ప్రచారంలో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, స్వీప్ జిల్లా నోడల్ అధికారి కె. శ్రీరామ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు పాల్గొన్నారు.

# యశస్వినిరెడ్డి కి సిపిఐ సంపూర్ణ మద్దతు

**తొర్రూర్, నవంబర్ 17 (మనం న్యూస్) :** స్థానిక పట్టణ లయన్స్ క్లబ్ లో సిపిఐ పాలకుర్తి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం లో, కుటుంబ పాలన సాగుతుంది తప్ప ప్రజా సంక్షేమ పాలన ఎప్పుడు జరగ లేదని, అధికారం లో ఉన్న పార్టీ నాయకులు,ప్రతి నియోజక వర్గం లో ప్రతి జిల్లాల లో,వెయ్యిల కోట్ల రూపాల ఆస్తిని, అక్రమం గా సంపాదించు కున్నారే తప్ప ప్రజల సంక్షేమము గురించి ఏనాడు కూడ ఆలోచించ లేదని హనుమాండ్ల ఝాన్సీరెడ్డి,తెలిపారు. మునుగోడు బై ఎలక్షన్లో లో, కెసిఆర్ కమ్యూనిస్టు పార్టీ మద్దతు కోరి గెలిచినాక కమ్యూనిస్టు నాయకులను మోసం చేశారని వారి మద్దతు కావాలని కోరి, మోసం చేశాడని కమ్యూనిస్టు పార్టీ,బి విజయ సారథి జిల్లా కార్యదర్శి గారు ఈ సమావేశం లో ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల.హరిప్రసాద్,మాట్లాడుతూ.,ప్రస్తుతం పాలకుర్తి నియోజక వర్గం లో, మంత్రి,కొన్ని వెయ్యిల కోట్ల రూపాయల డబ్బులు వందలేకురాల భూములను,అక్రమం గా సంపాదించు కున్నాడు తప్ప ప్రజల భగోగుల గురించి ఏనాడు ఆలోచించ లేదు, హనుమండ్ల.ఝాన్సీరెడ్డి–రాజేందర్ రెడ్డి లు ,1995 సం.కోటి రూపాయల ను ఆర్థిక సహాయం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి కి సహాయం గా అందించారు.స్థానికం గా ఉన్న తొర్రూర్ పట్టణము లో 1996 సం యాభై లక్ష ల భూ స్థలం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడ వారే స్థలము కొని ఆసుపత్రి ని ఏర్పాటు చేయించారు,ఇలా, ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ను రాజకీయం లోకి రాక ముందే చేస్తే,అధికారం లోకి వచ్చాక ఇంతకు మించి 100 రెట్లు ప్రజా సంక్షేమం కోసం తన జీవితాన్ని,తన సంపాదనంత వేచించడానికి కూడ వెనుకాడను అని తెలియ చేశారు.కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, జనగామ, జిల్లా, కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి, మాజీ ఎంఎల్ఎ, ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు ఓమా బిక్షపతి, తొర్రూర్ మండల సహాయ కార్యదర్శి బందు మహేందర్, దేవరుప్పుల మండల కార్యదర్శి ఎల్లయ్య, రాయపర్తి మండల కార్యదర్శి, రాజు, యాకయ్య, పాలకుర్తి మండల కార్యదర్శి బి ఎల్లయ్య, బికెఎంయు నాయకులు ఘనపురం లక్ష్మణ్, ఎఐటియుసి నాయకులు ఎ శ్రీనివాస్, మంగళపల్లి మల్లయ్య, యాదగిరిగౌడ్, పాపయ్యగౌడ్, ఆయా గ్రామాల కార్యదర్శులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు లేని ఎన్నికల ప్రచార సామాగ్రి పై చర్యలు

**మహబూబాబాద్, నవంబర్, 17 (మనం ప్రతినిధి):** ముందస్తు అనుమతులు పొందకుండా ఎన్నికల ప్రచార సామగ్రిని ముద్రించినా, పంపిణీ చేసినా చర్యలు తీసుకొంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక హెచ్చరించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మీడియా సర్టిఫికేషన్ ఆఫ్ మోనిటరింగ్ కమిటీ, తో పాటు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ , సోషల్ మీడియా అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సమీక్షించారు. ముందుగా ఎం.సి.ఎం.సి. కార్యకలాపాలు ఆడిగితెలుసుకున్నారు. కరపత్రాలు ముద్రించుటకు 5 అనుమతులు కు దరఖాస్తు చేసుకొని 2 అనుమతులు కు మాత్రమే ముద్రణ చేపట్టారని, 3 అనుమతులు ముద్రణ చేపట్ట వలసి ఉందని ఎం.సి.ఎం.సి.కన్వీనర్ డి.పి.ఆర్.ఓ. వివరించారు. అలాగే పెయిడ్ న్యూ స్ నమోదు కాలేదని తెలియజేసారు. అనుమతులు పొందకుండా కరపత్రాలు ముద్రిస్తే చర్యలు తప్పవు అని హెచ్చరించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను పర్యవేక్షిస్తూ ఫిర్యాదులపై తక్షణం స్పందించాలన్నారు. కేసులు నమోదు చేయించాలని అధికారికి సూచించారు. సోషల్ మీడియా పనితీరును నోడల్ అధికారి సురేష్ ను అడిగి తెలుసుకున్నారు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సమన్వయంతో పనిచేయాలని సమిష్టి నిర్ణయాలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని, జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎం.సి.ఎం.సి.కన్వీనర్ డి.పి.ఆర్.ఓ. శ్రీనివాసరావు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారిణి జడ్పి డిప్యూటీ సి.ఈ.ఓ.నర్మద, సోషల్ మీడియా గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, ఎమ్.సి. ఎం.సి. సెక్షన్ అధికారి ఫిరోజ్ పాల్గొన్నారు.

# జిల్లాకు చేరుకున్న 160 బ్యాలెట్ యూనిట్లు

## – పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 17 (మనం ప్రతినిధి) :** జిల్లాకు అదనంగా కేటాయించిన 160 బ్యాలెట్ యూనిట్లును జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా ప్రియాంక అల శుక్రవారం రాత్రి పరిశీలించారు. జిల్లాకు చేరుకున్న బ్యాలెట్ యూనిట్లును ఈవిఎం గోదాంలో పటిష్ట భద్రత మధ్య భద్ర పరిచినట్లు చెప్పారు. ఈసిఐఎల్ నుండి జిల్లాకు అదనంగా కేటాయించిన బ్యాలెట్ యూనిట్లు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం ర్యాన్డమైజేషన్ ప్రక్రియ నిర్వహించి నియోజకవర్గాలకు కేటాయించనున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ శిరీష, తహసీల్దార్ పుల్లయ్య, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దారా ప్రసాద్, రంగ ప్రసాద్, బిజెపి నుండి లక్ష్మణ్ అగర్వాల్, బీఎస్ నుండి మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



# జన బలానికి– ధన బలానికి మధ్య నే పోటీ...

## ప్రజల కోసం పనిచేసేది కమ్యూనిస్టులే..: సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం...



**కూసుమంచి, నవంబర్ 17(మనం న్యూస్):** పాలేరు నియోజకవర్గంలో జన బనాలకి –ధన బలానికి మధ్య పోటీ జరగనుందని ప్రజలు ఈ విషయాన్ని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, పాలేరు నియోజకవర్గంలో ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా, నిక్కచ్చిగా పనిచేసే వ్యక్తులు, పార్టీలు ఏమన్నా ఉన్నాయంటే అది కమ్యూనిస్టు పార్టీలు మాత్రమేనని, సిపిఎం పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం మండలంలోని జుజ్జులరావుపేట, హట్యతండా, మల్లాయిగూడెం రాజుతండా, తుమ్మల తండా,ఒంటిగుడిసె తండా , గౌరీలపాడు తండా, చాంప్లతండా, భగవాన్ తండా,హిరమాన్ తండా,సంభాని నగర్ తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు డబ్బుల సంచులతో ధన బలం ఉందనే అహంతో, పాలేరు నియోజకవర్గంలో పోటీలో ఉన్నారని, కాంగ్రెస్ , బి ఆర్ఎస్ అభ్యర్థులు ప్రజలు వేసే ఓటును అంగడి సరుకుగా చూస్తున్నారని, డబ్బు ఇస్తే ప్రజలు వాళ్లే ఓట్లు వేస్తారని అభిప్రాయపడుతున్నారని, వాళ్లు గెలిచిన తర్వాత ఏ పార్టీకి అమ్ముడుపోవాలో అని ఇప్పుడే ఆలోచిస్తున్నారని, ఇలాంటి ధన రాజకీయాలను, డబ్బులు పంచి గెలుస్తామన్న నాయకులను ప్రజలు వ్యతిరేకించి, తగిన బుద్ధి చెప్పాలని, ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం, నీతి నిజాయితీగా పనిచేసే పార్టీలు ఎర్రజెండా పార్టీలు మాత్రమేనని, ప్రజా పోరాటాల్లో ముందుండి ప్రజల కోసం పనిచేసే వ్యక్తులను ప్రజలు ఎంచుకోవాలని, ప్రజలు ఓటు వేసే సమయంలో ఆలోచించి, ఓటు వేయాలని, ప్రజల కోసం పనిచేసే పార్టీ సిపిఎం పార్టీ పై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ప్రతి గ్రామంలో నీరాజనాలు పలికిన ప్రజలు..మండలంలో పలు గ్రామాలలో ఎన్నికల ప్రచార నిర్వహించిన సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం కు ప్రతి గ్రామాల్లో మహిళలు, యువకులు, ప్రజలు నీరాజనాలు పలికారు. తమ్మినేని ప్రచార ప్రచార రథం వెంట పూల వర్షాలు కురిపిస్తూ, ఆరతులు ఇస్తూ, ఎర్రని తిలకాలు, నుదుటిపై దిద్దుతూ గ్రామ, గ్రామాన ప్రజలు స్వాగతాలు పలికారు. ప్రతి గ్రామంలోనూ ప్రజల కోసం పనిచేసే నాయకుడు వచ్చాడని ప్రజలు ఎదురెళ్లి నీ రాజనాల పలికారు. మండల కార్యదర్శి యడవెల్లి రమణారెడ్డి అధ్యక్షుడు జరిగిన ఈ ప్రచారం లో పాలేరు డివిజన్ ఇంచార్జీ బండి రమేష్, మండల ఇంచార్జీ బుగ్గవీటి సరళ, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, మల్లెల సన్మంత్ రావు, తోటకూరి రాజు,, ఎల్లంపల్లి అశోక్, జువ్వాజి శీను, బిక్కసాని గంగాధర్, కర్ణబాబు, మూడు గన్య నాయక్, చిలంచర్ల రాధాకృష్ణ ,పందిరి వీరారెడ్డి, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి తుషాకుల లింగయ్య, ఆయా గ్రామాల శాఖ కార్యదర్శులు ,పార్టీ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# కూలిపోయే విధంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్లు

## కాంగ్రెస్ పాలనలో రూ.5లక్షలతో ఇళ్లు నిర్మాణం

- ఓట్లు అభ్యర్థిస్తూ.. నృత్యాలు చేస్తూ
- రాందాస్ నాయక్ ప్రచారంలో పోట్ల మాధవి



**కారేపల్లి రూరల్, నవంబర్ 17 (మనం న్యూస్):** కారేపల్లి మండలంలో శుక్రవారం వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు భార్య, కాంగ్రెస్ నాయకురాలు పోట్ల మాధవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మండల పరిధిలోని కొత్త తండా, గుంపెల్ల గూడెం, పేరుపల్లి ,మల్లన్న గూడెం, రావోజీ తండా, బిక్యా తండా, సర్యతండ తదితర గ్రామాలలో ఆమె మహిళలతో కలిసి హుషారుగా నృత్యం చేస్తూ అందరిని అలరించారు. రామదాసు నాయక్ గెలుపుని కాంక్షిస్తూ ఒకవైపు ర్యాలీ కొనసాగుతుండగా మరొకవైపు ర్యాలీని వీక్షిస్తున్న మహిళలు, ప్రజల వద్దకు నేరుగా వెళ్లి కలిసి కాంగ్రెస్ ఆర్గారంటీలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తూ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్యా తండాలో మాధవి మాట్లాడుతూ కంటి తుడుపు చర్యగా కెసిఆర్ కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పడుకుంటే కూలిపోయే విధంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అందరికీ ఐదు లక్షల రూపాయలతో ఇల్లు కట్టించే బాధ్యత తీసుకుంటుంది అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అందజేసే ఉచిత విద్యుత్ ప్రతి ఇంట్లో ఏసీ ఏర్పాటు చేసుకుని అవకాశం ఉంటుందన్నారు. గ్యాస్ రేటు వింటేనే భయం వేసే విధంగా ఉందని అటువంటి గ్యాస్ను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 500 రూపాయలకే ఇస్తున్నారని ఈ విషయం అయితే చప్పట్లు కొట్టాలని కోరగా ప్రజలందరూ కేరింతలు కొడుతూ చప్పట్లతో హర్షద్వానాలు పలికారు. కాగా వీక్య తండాలో అభ్యర్థి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో కొణిజర్ల మండలం తీగల బంజర మాజీ సర్పంచ్ కొల్లిపాక వెంకటేశ్వర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్ గుంటి ప్రసాద్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వైరా నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ చేతి గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మకు బహుమతిగా ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి చూసి ఓటేయండి

## రోడ్‌షోలో పువ్వాడ

**ఖమ్మం, నవంబర్ 17(మనం న్యూస్):** ఖమ్మం నగరంలో జరిగిన అభివృద్ధి చూసి ఓటేయాలని బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరం 11వ డివిజన్ లలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ ఖమ్మం నగర అభివృద్ధిని అడ్డుకోవడానికి నేడు కాంగ్రెస్ వచ్చిందని, ఎన్నికలు రాగానే వస్తారని, మనల్ని ఆగం ఆగం చేస్తారని, అబద్ధాలు, ఆరోపణలు, రకరకాల విష ప్రచారాలు చేస్తున్నారని, మనం ఆలోచన చేసి వారు చేసే ఆరోపణలు నిజమో కాదో గమనించాలని కోరారు. మీ ముందు అభివృద్ధి జరిగిందని,మీ అజయ్ అన్న సైకిల్ వేసుకొని వాడ వాడ తిరిగి అభివృద్ధి చేసిండు, ఇది మీ కళ్ళ ముందే ఉందని పేర్కొన్నారు. మున్నేరు వరదలు వచ్చినప్పుడు వేల క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్లి పోయేదని, దానికి చెక్ పెట్టాలని భావించి చెక్ డామ్ నిర్మించానన్నారు. తద్వారా మనకి మండు వేసవిలో కూడా నీరు ఆగుతుందని, భూగర్భ జలాలు పెరిగాయన్నారు. మురికి కూపంగా వున్న లకారాన్ని ఇప్పుడు నాపై పోటీ చేస్తున్న మనిషి గతంలో మంత్రిగా ఉన్నప్పటికి పట్టించుకోలేదన్నారు. తాను వచ్చాక దానిని ప్రక్షాళన చేసి ఎన్ఎస్‌పి నీటిని మళ్లించి, అభివృద్ధి చేసి సుందరీకరించి కేబుల్ బ్రిడ్జి, డాన్సింగ్ వాటర్ ఫౌంటేన్ అన్ని విధాలా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఇంకా ఖమ్మం చాలా అభివృద్ధి జరగాల్సింది ఉందని, ఈ అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# పాలేరు గడ్డపై గులాబీ జెండా ఎగరటం ఖాయం

## బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి



**తిరుమలాయపాలెం, నవంబర్ 17 (మనం న్యూస్):** నవంబర్ 30 తేదీన తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలో పాలేరు గడ్డపై గులాబీ జెండా తప్ప ఎగరటం ఖాయమని బిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని శుక్రవారం పైనంపల్లి, ధరావత్ తండా, ఆల్ తండ, జూపెడ, బంధం పల్లి, బీ రోలు, ఏలువారిగూడెం ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ గ్రామాన ఎమ్మెల్యే కందాళకు ప్రజలు కుంకుమ తిలకంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభల్లో కందాళ మాట్లాడుతూ 70 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఏమీ అభివృద్ధి చెందలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం వచ్చినాక ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతోపాటు పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి ఆర్థిక అభివృద్ధి కోసం పని చేశారన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి దీవించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న సర్పంచులు వంచర్ల అలివేలమ్మ సత్యనారాయణ రెడ్డి శ్రీనివాసరావు దేవారం దేవేందర్ రెడ్డి లంజేపల్లి మోహినమ్మ వెంకన్న ఆలస్యం నాగేశ్వరరావు ఎంపీటీసీ ధరావత్ శంకర్ బీరోలు ఎంపీటీసీ ఏనుగుల మాలతి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నియంత్రణకు పటిష్ఠ చర్యలు : కలెక్టర్



**ఖమ్మం, నవంబర్ 17(మనం బ్యూరో):** డెంగ్యూ నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం అధికారులతో డెంగ్యూ నియంత్రణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో జనవరి, 2023 నుండి ఇప్పటి వరకు 465 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదైనట్లు తెలిపారు. 30 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో, 255 గ్రామాల్లో ఇట్టి కేసులు వచ్చినట్లు ఆయన అన్నారు. డెంగ్యూ పాజిటివ్ కేసుల పాజిటివ్ వచ్చిన వారికి చికిత్స అందించి, ఆ కేసు ఇంటి లోపల, బయట, పరిసరాల్లో పైరిత్రం పిచికారీ చేయించి, వ్యాధి ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. పాజిటివ్ వచ్చిన వారి చుట్టుప్రక్కల ఇంటింటికి సర్వే చేసి శాంపిల్స్ సేకరించి లక్షణాలను గుర్తించేందుకు పరీక్షలు చేయాలని, తద్వారా డెంగ్యూకి గురైన ఇంటితో పాటు చుట్టూ ప్రక్కల ఇళ్లల్లో కూడా వ్యాధి ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. పాజిటివ్ ప్రాంతంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించాలన్నారు. దోమల నియంత్రణతో వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చని ఆయన తెలిపారు. డ్రై డే పాటించాలని, ఆ రోజుల్లో ఇల్లు, ఇంటి పరిసరాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించడం, ఇంటిలో ఉన్న నీటి తొట్టెలు, సిమెంట్ కుండీలు, డ్రమ్ములలో ఉన్న నీటిని మొత్తం పారబోసి, శుభ్రంగా కడిగి, ఆరబెట్టినా తరవాత నీరు నింపుకోవాలన్నారు. దీనివల్ల ఈడిస్ దోమ జీవిత చక్రానికి అంతరాయం ఏర్పడి, లార్వాలు అంతరిస్తాయన్నారు. ఫాగింగ్ చేయాలని, ఫీవర్ సర్వే చేపట్టాలని ఆయన తెలిపారు. దోమల నియంత్రణలో ప్రజలు పాలుపంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను, వాడని బావులను పూడ్చి, నీరు నిల్వ కాకుండా చూడాలన్నారు. దోమల నివారణకు యాంటీ లార్వా కార్యాచరణ చేయాలని, నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద ఫాగింగ్ చేపట్టాలన్నారు. హోటళ్లు, వీధి వ్యాపారులు, పానిపూరి అమ్మేవారు, ఆహార తయారీ, వడ్డింపు చేసే వారందరికీ టైఫాయిడ్ పరీక్షలు పూర్తి చేయాలన్నారు. ప్రయివేటు ఆస్పత్రులపై సర్వీలెన్స్ పెంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జెడ్పి సిపిఓ వి.వి. అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి సైదులు పాల్గొన్నారు.

# కూనవరంలో పుట్టిన పువ్వాడ లోకల్ అంటున్నాడు...

... రాష్ట్రంలో పుట్టిన వారు ఎక్కడైనా పోటీ చేయొచ్చు..

... మంత్రి పువ్వాడపై తుమ్మల సెటైర్లు

... ప్రశాంతంగా చిరువ్యాపారులు ఉండేలా అండగా ఉంటానని హామీ

... 45, 49 డివిజన్లలో రోడ్ షో






**ఖమ్మం, నవంబర్ 17(మనం న్యూస్):** కూనవరంలో పుట్టిన పువ్వాడ అజయ్ లోకల్ అంటున్నాడు. రాష్ట్రంలో పుట్టిన వ్యక్తి ఎక్కడైనా పోటీ చేయొచ్చు. ఈ మాత్రం అవగాహనా లేదా అంటూ మంత్రి పువ్వాడపై మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సెటైర్లు వేశారు. శుక్రవారం సాయంత్రం ఖమ్మం పట్టణంలోని 45, 49వ డివిజన్లో రోడ్ షో నిర్వహించారు. పాత బస్టాండ్ ప్రాంతం నుండి బొమ్మల సెంటర్ మీదుగా మామిళ్లగూడెం వరకు రోడ్‌షో సాగింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బొమ్మన సెంటర్ లో ఏర్పాటుచేసిన సభలో. మాజీ మంత్రివర్యులు, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ బీఅర్ఎస్ అధ్యక్షుడు ఎక్కడ పుట్టారు, ఎక్కడ పోటీ చేస్తున్నారు, మంత్రి కి అవగాహన లేదా అని విమర్శించారు. ఖమ్మం పోరాటల గడ్డ బెదిరిస్తే ఎవ్వరు భయపడరన్నారు. అరాచకం, అవినీతితో బొమ్మన సెంటర్ లో వ్యాపారులను తోపుడు బండ్ల వారిని ఇబ్బంది పెట్టారు. కాంగ్రెస్ పాలనలో మీ సమస్యలు పరిష్కారం చేస్తా. కమీషన్ల కోసం రేకుల షెడ్ బస్టాండ్, కురిసే కార్పొరేషన్ బిల్డింగ్ ఎవ్వరు కట్టారో చూసారు కదా. దందా చేసి అక్రమంగా ఆస్తులు పోగేసుకున్న వారి వద్ద నుండి వాటిని కక్కిస్తామని అన్నారు. ఖమ్మం లో ప్రశాంతం గా చిరు వ్యాపారులు బతికేలా మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు జావిద్, దీపక్ చౌదరితో పాటు స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం**

ఖమ్మం పట్టణంలోని మామిళ్లగూడెంలో రావులపాటి సీతారామారావు, తుమ్మల మిత్రమండలి, బ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రివర్యులు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొని ప్రసంగించారు. అరాచకం, అవినీతి, దుష్ట పాలనకు వ్యతిరేకంగా ప్రజలు కాంగ్రెస్ పాలన కోరుకుంటూన్నారన్నారు. దేశం సమగ్రత సమైక్యత కోసం రాహుల్ గాంధీ జోడో యాత్ర ఐక్య చేసిందన్నారు. అన్ని వర్గాలు కాంగ్రెస్ పాలన లో సంతోషంగా ఉంటారన్నారు. సమాజ నిర్మాణం లో అభివృద్ధిలో బ్రాహ్మణుల పాత్ర ఎంతో ఉందన్నారు. అరాచకం, భూ కబ్జాలు లేని ప్రశాంతమైన ఖమ్మం కోసం కాంగ్రెస్‌కి మద్దతుగా బ్రాహ్మణులు నిలవాలన్నారు. ఖమ్మం లో అరాచకం పై మేధావి వర్గం ఆలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు జావిద్, దీపక్ చౌదరితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**ముస్లిం సోదరులను కలిసిన తుమ్మల**

శుక్రవారం మధ్యాహ్నం ఖమ్మం పట్టణంలోని ముస్తఫా నగర్ సెంటర్లోని మసీద్ దగ్గర శుక్రవారపు నమాజ్ అనంతరం ముస్లిం సోదరులను మాజీ మంత్రివర్యులు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వర రావు కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలో ఒకటైన మైనార్టీ డిక్లరేషన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యూనిస్ సుల్తాన్, పట్టణ అధ్యక్షులు జావిద్, చోటే బాబా, ముస్తఫా, ఖాదర్ బాబా పాషా, సలీం, మియా భాయ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మార్పురావాలంటే హస్తం గుర్తు పై ఓటెయ్యాలి

.. దొరల రాజ్యానికి ఫుల్‌స్టాప్ పలకాలి .. అధికారంలోకి రాగానే ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ

..రూరల్ ప్రచారంలో పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం రూరల్, నవంబర్ 17(మనం న్యూస్):** రాష్ట్రంలో మార్పు రావాలంటే బీఆర్ఎస్‌ను ఓడించేందుకు కాంగ్రెస్ గుర్తు హస్తం గుర్తు పై ఓటేసి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, కాంగ్రెస్ తెలంగాణ ఇస్తే కేసీఆర్ దొచుకొని తీనడం మొదలుపెట్టాడని అటువంటి పందికొక్కెన కేసీఆర్‌ను ఇంటికి పంపాల్సిన సమయం ఆసన్నమైందని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం రూరల్ మండలం ఆరెకోడు, ఆరెకోడుతండా తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొరల పరిపాలనకు, దోపిడీ పరిపాలనకు,ఇందిరమ్మ రాజ్యానికి జరుగుతున్న యుద్ధం అని అన్నారు. గతంలో జరిగిన ఎన్నికలకు ఈ ఎన్నికలకు పూర్తి బిన్నంగా ఉంటాయన్నారు. మన నీళ్లు,నిధులు, నియమాకాల కోసం జరుగుతున్నాయన్నారు. ఆనాడు ఉద్యమం చేశామని చెపుతున్న ఈ ప్రబుద్ధుడు ప్రజలను విస్మరించి సంపాదనే ఎజెండాగా పెట్టుకున్నాడని విమర్శించారు. 2014 కు ముందు కేసీఆర్ ఆస్థులెంత..? ఇప్పుడు ఆస్తులు ఎంత ప్రజలు ఆలోచించాలన్నారు. ఎంతో మంది పోరాట ఫలితంగా తెలంగాణ వస్తే ఈనాడు కేవలం ఒక్క కల్వకుంట్ల కుటుంబానికే తెలంగాణ వచ్చిందా అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ వస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని 10 ఏళ్లుగా నిరుద్యోగులు ఎదురు చూశారని కానీ నోటిఫికేషన్‌లు రద్దు, పేపర్ లీకేజీలతోనే సమయాన్ని గడిపి నిరూద్యోగులతో చలగాటం ఆడుకున్నాన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు అయితే రాలేదు కానీ కేసీఆర్ కుటుంబంలో మాత్రం ఆరు ఉద్యోగాలు సంపాదించుకున్నారని హెద్దవ చేశారు. దీనికి పులిస్టాఫ్ పెట్టే సమయం ఆసన్నమైందని, ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రజా పరిపాలన కోసం హస్తం గుర్తుపై ఓటేసి మంచి మెజారిటీ తో గెలిపించాలన్నారు. గత ఎన్నికల్లో 14 రోజుల ముందు పాలేరు ఎమ్మెల్యే అభ్యర్థికి బీఫామ్ ఇస్తే ఆనాడు పొత్తులో ఉన్న పార్టీలు గెలిపించాయని, గెలిచిన మూడు నెలల్లోనే ఆయన అధికార పార్టీలోకి జంప్ చేశారన్నారు. ప్రజలు ఎందుకు పార్టీ మారారు అని అడిగితే అభివృద్ధి కోసం మారిన అని చెప్పారని అభివృద్ధి మాత్రం నిల్.. దొపిడి మాత్రం ఫుల్ లాగా ఉందని ఎమ్మెల్యే పనితీరు అని విమర్శించారు.మీ గ్రామాలకు ఎన్ని డబుల్ బెడ్ రూం ఇళ్ళు, దళిత బందు,కొత్త రేషన్ కార్డులు ఇచ్చారని ప్రజలను ప్రశ్నించారు. ప్రజలందరి సమస్యలు పరిష్కారం కావాలంటే హస్తం గుర్తుకు ఓటేసి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలన్నారు.

## కాకరవాయిలో బిఆర్ఎస్ విస్తృత ప్రచారం

**కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న సర్పంచ్ వీరబోయిన మౌనిక శ్రీనివాస్**



**తిరుమలాయపాలెం, నవంబర్ 17 (మనం న్యూస్):** సార్వత్రిక ఎన్నికలలో భాగంగా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కాకరవాయి గ్రామ సర్పంచ్ మౌనిక శ్రీనివాస్ ఆ పార్టీ కార్యకర్తలతో కలిసి గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోపాటు 2023 బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలతో వివరించి చెబుతూ ముచ్చటగా మూడోసారి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలి అంటే కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అన్నం లింగారెడ్డి, ధర్మపురి దుర్గయ్య, కొలిశెట్టి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి మల్లయ్య, గుంటి ప్రసాద్,కుదుర్ల మధు, గుంటి సురేష్, కొత్త చంద్రయ్య, గూడూరు శ్రీను, అబ్రపురి చంద్రయ్య, గుండాల చిన్న మల్లయ్య, గుండా ఆంజనేయులు,కొత్తపెల్లి చిన్న మల్లయ్య,కొత్తపల్లి మన్సూర్,గుండె పోయిన రమేష్,వీరబోయిన దేవేందర్,దండ గంగయ్య,సుధాకర్, సురిగి సైదులు, శ్రీను,కందుకూరి ఉపేందర్ పాల్గొన్నారు.

## చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

**... శ్రీనివాస్ రెడ్డిపై బిఆర్ఎస్ నాయకులు అవాకులు చవాకులు మానుకోవాలి**

**.. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శాఖమూరి రమేష్**



**నేలకొండపల్లి, నవంబర్ 17 (మనం న్యూస్):** పాలేరులో ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి హయాంలోనే జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు టిఆర్ఎస్ నాయకులు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శాఖమూరి రమేష్ సవాల్ విసిరారు. శుక్రవారం స్థానిక పొంగులేటి ఎన్నికల కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరోనా వల్ల అభివృద్ధి చేయలేక పోయానని చెప్పిన ఎమ్మెల్యే, ఎనిమిది వందల కోట్లు ఎప్పుడు తెచ్చారో ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గనికి ఎనిమిది వందల కోట్లు తీసుకొచ్చానని చెబుతున్న ఎమ్మెల్యే వాటితో ఏం పనులు చేసారో చెప్పాలన్నారు. వందల కోట్ల అభివృద్ధి ఎక్కడ జరిగిందో చర్చించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ఎన్నికల ముందు తప్పుడు జీవోలు తెచ్చి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. మేజర్ గ్రామపంచాయతీకి 10 కోట్లు, ప్రతి గ్రామపంచాయతీకి 10 లక్షలు ఇస్తానన్న ముఖ్యమంత్రి ఎక్కడ ఇచ్చారో తేల్చాలన్నారు. ఐదు ఏళ్లు ఎమ్మెల్యేగా ఉండి గతంలో మొదలు పెట్టిన డబుల్ బెడ్ రూంలు ఎందుకు పూర్తి చేయలేక పోయావ్ అని ప్రశ్నించారు. శ్రీనివాసరెడ్డి గత 15 ఏళ్లుగా ఎంతో మందికి సాయం చేస్తూ ప్రజల మనసులను గెలుచుకున్నారన్నారు. శ్రీనివాస్ రెడ్డి నీలాగా ఎవరి దగ్గర డబ్బులు వసూలు చేయలేదన్నారు.

శ్రీనివాస్ రెడ్డి ఏ ఊరు వెళ్లినా ప్రజలు నీరాజనం పడుతున్నారన్నారు. అది చూసి భయపడి ఆఖ్ఖి నాయకులు అవాకులు చెవాకులు పేలుతున్నారన్నారు. జరుగుతున్న పరిణామాలన్నింటిని పాలేరు ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. రేపు జరిగే ఎన్నికల్లో ప్రజలు శ్రీనివాస రెడ్డిని గెలిపించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ వజ్జా రమ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నపూసల సీతారాములు, నెల్లూరి భద్రయ్య, బొడ్డు పొందయ్య, చిలకల సీతారావమ్మ, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, మైస శంకర్, లక్కం ఏడుకొండలు, కుక్కల హనుమంతరావు, వంగవీటి నాగేశ్వరరావు, జర్రిపోతుల సత్యనారాయణ, సీతారాం సింగ్, గుండా బ్రహ్మం, మారుతి కోటి, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు హక్కు పత్రాలు, దళితులకు సబ్ ప్లాన్ చట్టం

...ప్రాజెక్టుల నిర్మాణం సాధించిన ఘనత సిపిఎందే
... కాంట్రాక్టర్లకు ఓటేస్తే దోపిడీ పెరుగుతుంది
... పోరాడే వారికే ఓటనే ఆయుధం ఇవ్వాలి
... సిపిఎం పాలేరు అసెంబ్లీ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం

**నేలకొండపల్లి, నవంబర్ 17(మనం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనుల హక్కుల కోసం, దళితులకు సబ్ ప్లాన్ చట్టం కోసం, ప్రాజెక్టుల నిర్మాణం కోసం, ఉపాధి చట్టం కోసం స్కీం వర్కర్ల హక్కుల కోసం ఉద్యమించి సమస్యలు సాధించిన ఘనత సిపిఎందేనని సిపిఐ(ఎం) పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం మండలంలోని సదాశివపురం, నాచేపల్లి, మంగాపురంతండా, రాయగూడెం గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, హారతులు పట్టి, పూలమాలతో ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంట్రాక్టర్లకు ఓటేస్తే ఓట్ల కోసం ఖర్చుపెట్టిన డబ్బులు 100 రెట్లు వాపస్ తీసుకునేందుకు దోపిడీ చేస్తారన్నారు. డబ్బు రాజకీయాలు తిరస్కరించి జనం కోసం పని చేసే తనను గెలిపించాలని కోరారు. నిజాయితీ కలిగిన వ్యక్తిగా పాలేరు అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓటు అనే వజ్రాయుధాన్ని ఇచ్చి అసెంబ్లీకి పంపించడం ద్వారా ప్రజావాణి గట్టిగా వినిపిస్తానన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చిన చట్టసభలలో కమ్యూనిస్టులు ఉండడం ద్వారా వారి ఒత్తిడితో పాలకులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని పని చేస్తారన్నారు. 2006లో దేశంలో 64 మంది కమ్యూనిస్టు ఎంపీల బలంతో యూపీఏ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. కమ్యూనిస్టులు మద్దతు ఉపసంహరించుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయే పరిస్థితుల్లో కమ్యూనిస్టుల ఒత్తిడితో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సాధించడం ద్వారా నేడు కోట్లాదిమంది వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించబడి పొట్ట నింపుతుందన్నారు. రాష్ట్రంలో గత మునుగోడు ఎన్నికలకు ముందు ప్రజా సమస్యలు పట్టించుకోని ముఖ్యమంత్రి కేసీఆర్ మునుగోడు ఎన్నికల్లో కమ్యూనిస్టుల మద్దతు సందర్భంగా కమ్యూనిస్టుల డిమాండ్ మేరకు రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల మంది గిరిజనులకు పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చేందుకు సిద్ధమైందన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 37 వేల ఎకరాలకు హక్కు పత్రాలు సాధించడం జరిగిందన్నారు. 2003లో ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ 2662 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసిన సందర్భంగా 2004లో కాంగ్రెస్ హయాంలో ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తన సమక్షంలో దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. అనంతరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఖమ్మం నుండి హైదరాబాదుకు పాదయాత్ర చేస్తున్న సందర్భంలో నకిరేకల్ చేరుకోగానే ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి స్వయంగా తనకు ఫోన్ చేసి పాదయాత్ర విరమించాలంటూ 600 కోట్ల రూపాయలను మంజూరీ చేసిన ఘనత సిపిఐ(ఎం) పార్టీగా ఎర్రజెండాకు తనకు దక్కిందన్నారు. దళితవాడలో అభివృద్ధి సాధించాలని 76 రోజులపాటు సాగిన పాదయాత్ర సందర్భంగా ప్రభుత్వ సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. తద్వారా దళితవాడలో రోడ్లు డ్రైనేజీలు వీధిలైట్లు ఏర్పాటు వంటి కనీస సౌకర్యాలు నేడు కల్పించబడినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో గ్రామ దీపికలు, గ్రామ సేవకులు, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు తదితర అనేకమంది స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో సాగిన పోరాట ఫలితంగా వేల రూపాయల వేతనాలు పెంచుకొని వారి బ్రతుకులకు కొంత భద్రత కల్పించబడిందన్నారు. పోరాడే వారికే ఓటు వేయడం ద్వారా అసెంబ్లీలో ప్రభుత్వాలపై కొట్లాడి మరిన్ని సమస్యలను పరిష్కరించుకునేందుకు అవకాశం వస్తుందన్నారు. రోజుకో పార్టీ మారే అవకాశవాద రాజకీయ నాయకులకు ఓటు వేస్తే రేపు ఎక్కడ ఉంటారో ప్రజలు గమనించాలన్నారు. వారు అధికారం ఎక్కడ ఉంటే అక్కడే ఉంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజాధనాన్ని లూటీ చేస్తారన్నారు.



కాంగ్రెస్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన స్వార్థం కోసం తాను ఎంపీగా గెలిచేందుకు సహకరించిన సిపిఐ(ఎం)ను, వైయస్సార్సీపీని, బీఆర్ఎస్ ను మోసం చేసి నేడు కాంగ్రెస్లో చేరిన విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. నేడు రాష్ట్రంలో ఉన్నది నెహ్రూ కాంగ్రెస్, ఇందిరా కాంగ్రెస్ కాదని అది దొంగల కాంగ్రెస్ అన్నారు. నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన వీరుడు తమ్మినేని సుబ్బయ్య వారసత్వంతో ఎర్రజెండాను ఎత్తి, ఎత్తిన జెండాను దించకుండా కష్టజీవుల పక్షాన పోరాడుతూ నిజాయితీగా ముందుకు సాగుతున్న తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, భూక్య కృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, శీలం అప్పారావు, పొన్నం శివరాజు, దేగల వెంకటేశ్వరరావు భాగం హేమంత్, ఎడ్ల తిరుపతిరావు, సిపిఐ నాయకులు కర్నాటి భాను ప్రసాద్, కనకబండి సీతారాములు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, సిపిఐ(ఎం) నాయకులు చిర్రా ప్రసాద్, పాలపాటి అశోక్, కూరపాటి ప్రసాద్, మందడి కోదండ రామారావు, గుత్తా లక్ష్మీనరసయ్య, రాయల రవి, భూక్య తేజకిరణ్, ఇస్లావత్ రామారావు, భూక్య నగేష్, కొండలరావు, దుగ్గి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జె.యన్.టియు.హెచ్. మొదటి సంవత్సరం ఫలితాలలో ఎస్ఐబిఐటి విద్యార్థుల విజయ దుందుభి



**ఖమ్మం, నవంబర్ 17(మనం న్యూస్):** జె.యన్.టి.యు.హెచ్. తాజాగా విడుదల చేసిన మొదటి సంవత్సర రెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలబడటమే గాక యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో వెల్లంకి రాజశ్రీ 9.8 యస్.జి.పి.ఎ. మరియు యమ్.డి. ఆయేషా 9.7 మరియు సాయిదీప్తి 9.6 యస్.జి.పి.ఎ. సాధించి ఖమ్మం జిల్లాలోనే మరి ఎవరికి సాధ్యంకాని అత్యుత్తమ ర్యాంకులను యూనివర్సిటీ స్థాయిలో సొంతం చేసుకున్నారని అన్నారు. ఈ.సి.ఈ. విభాగంలో అనూహ్య 9.3. కార్తిక్ 9.0 మరియు సి.యస్.సి (ఎ.ఐ యమ్.యల్) విభాగంలో వెంకట ప్రదీప్ 9.3. సృతి 9.2 యస్.జి.పి.ఎ. సి.యస్.సి (డాటా సైన్స్) విభాగంలో నూనె ప్రియంవధ, సహస్వి 9.0 యస్.జి.పి.ఎ. సాధించారని తెలిపారు. గణితంలో ఉషశ్రీ, అజయ్కుమార్, రాధిక, కార్తీక్, హాఫీజ్, రేణుక, రక్షిత, కావ్య లు నూటికి నూరు మార్కులు సాధించారని, అదే విధంగా ఫిజిక్స్ విభాగంలో రక్షిత, రేణుక వందకు వంద మార్కులు సాధించారని తెలిపారు.అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులను మరియు వారి విజయానికి తోడుగా వెన్నంటే ఉండి, ఎప్పటి కప్పుడు వాళ్ళ సందేహాలను నివృత్తి చేసిన అధ్యాపక బృంధాన్ని ప్రత్యేకంగా అభినిందించారు. ప్రత్యేకంగా కళాశాలలో నిర్వహించిన సక్సస్ మీట్ కార్యక్రమంలో ప్రతిభ కనపరచిన విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలతో పాటు ప్రత్యేక బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డ్చా జి. రాజ కుమార్ మాట్లాడుతూ అత్యంత అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం వల్లనే ఈ విజయం సాధ్యమైందని, భవిష్యత్తులో కూడా నాణ్యమైన విద్య మరియు అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో మరిన్ని విజయాలను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ చదువుతో పాటు ప్రపంచ ఆధునీకరణకు అవసరమయ్యే తమ నైపుణ్యాలను మెరుగు పరచడంలో ఎప్పుడూ ముందుండాలనీ, అందుకు అవసరమయ్యే ట్రైనింగ్ ప్రోగ్రాం, స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం. సి.ఆర్.టి మరియు విధ్య, ఉపాధి శిక్షణా కార్యక్రమాలను, నిరంతర ప్రక్రియగా తమ కళాశాలలో నేర్పించడం జరుగుతుందని అన్నారు. తమ కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలన్నదే తమ అంతిమ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి, వైస్ ప్రిన్సిపల్ అమిత్ బిజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్,జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ జె. రవీంద్రబాబు, డాక్టర్ యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ANNEXURE 43
(CHAPTER 3, PARA 3.8)
FORMATS C-1 TO C-3

FORMAT C-1
(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: Matta Ragamayee, W/o. Dayand Vijay Kumar, H.No. 6-2, Venkateswara Talkies Road, Sathupalli, Sathupalli Mandal, Khammam District

Name of the political party: Indian National Congress Party

(Independent candidates should write "Independent" here)

Name of Election: Member of Legislative Assembly

*Name of Constituency: Sathupally-116

I, Matta Ragamayee (Name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

| | Pending criminal cases | | | Details about cases on conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| Sl. No. | Name of court | Case No. and status of case | Section (s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & Date (s) of order (s) | Description of offence (s) & punishment imposed |
| 1 | Principal judicial magistrate of first class at Sathupalli | CC No. 528/2022 for examination of accused | u/sec. 28 and 22 (3) of Drugs and Cosmetic Act 1940 allegation of cooperating and encouraging accused No.1 & 2 for separating plasma from human blood without having valid license | Not applicable | Not applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.